ఆంధ్రజ్యోతి


ANDHRAJYOTHY

3

శ్రీకాకుళం

జిల్లా వార్తలు

మంగళవారం 11 జూన్ 2024



శ్రీముఖలింగేశ్వరుని భూముల వేలం వాయిదా

జలుమూరు, జూన్ 10: శ్రీముఖలింగేశ్వరస్వామి దేవస్థానం అధీనంలో ఉన్న భూముల కౌలు వేలంపాట వాయిదా వేసినట్లు ఈవో పి.ప్రభాకరరావు తెలిపారు. దేవదాయశాఖ అధికారుల ఆదేశాల మేరకు సోమవారం శ్రీముఖలింగంలో దేవదాయశాఖ పరిశీలకుడు రవి నేతృత్వంలో వేలంపాట నిర్వహించారు. అయితే రైతులెవ్వరూ వేలంపాటలో పాల్గొనకపోవడంతో వాయిదా వేసినట్లు ఆయన తెలిపారు. దేవదాయశాఖ అధికారుల ఆదేశాల మేరకు తదుపరి వేలంపాట తేదీని త్వరలో ప్రకటిస్తామని ఆయన పేర్కొన్నారు.

రామ్మోహన్ నాయుడుకు పౌర విమానయానశాఖ



● న్యూఢిల్లీలోని సఫ్దర్‌జంగ్ విమనాశ్రయంలో రాజీవ్‌గాంధీ భవన్‌లో 'పౌర విమానయాన మంత్రిత్వశాఖ' ఆధ్వర్యంలో పౌర విమానయాన రంగం అభివృద్ధి, నియంత్రణ కోసం జాతీయ విధానాలు, కార్యక్రమాల రూపకల్పనకు బాధ్యత వహిస్తుంది. దేశంలోని విమానయాన రంగానికి సంబంధించిన అనేక ఇతర చట్టాల నిర్వహణ చూస్తుంది. డైరెక్టరేట్ జనరల్ ఆఫ్ సివిల్ ఏవియేషన్, బ్యూరో ఆఫ్ సివిల్ ఏవియేషన్ సెక్యూరిటీ, ఇందిరాగాంధీ రాష్ట్రీయ యురాన్ అకాడమీ, ఎయిర్‌పోర్ట్స్ అథారిటీ ఆఫ్ ఇండియా, పవన్ హన్స్ హెలికాప్టర్స్ లిమిటెడ్ వంటి అనుబంధ ప్రభుత్వ రంగ సంస్థలు, స్వయంప్రతిపత్త సంస్థలపై ఈ మంత్రిత్వశాఖ పరిపాలనా నియంత్రణ నిర్వహిస్తుంది. రైలు ప్రయాణం, కార్యకలాపాల్లో భద్రతకు బాధ్యత వహించే రైల్వే భద్రతా కమిషన్ కూడా ఈ మంత్రిత్వ శాఖ పరిపాలనా నియంత్రణలో ఉంటుంది.

(ఆంధ్రజ్యోతి-శ్రీకాకుళం)

కేంద్రమంత్రి కింజరాపు రామ్మోహన్‌నాయుడుకు పౌరవిమానయాన శాఖను కేటాయించారు. ఎన్డీఏలో తెలుగుదేశం పార్టీ భాగస్వామ్యం కావడంతో శ్రీకాకుళం పార్లమెంట్ సభ్యుడు కింజరాపు రామ్మోహన్ నాయుడుకు కేబినెట్ హోదాతో కేంద్రమంత్రి పదవి లభించింది. ప్రధానమంత్రి నరేంద్రమోదీ సోమవారం సాయంత్రం మంత్రులకు శాఖలను కేటాయించారు. ఇందులో భాగంగా రామ్మోహన్‌నాయుడుకు పౌర విమానయాన శాఖను కేటాయించారు. వరుస మూడుసార్లు శ్రీకాకుళం ఎంపీగా గెలుపొందిన రామ్మోహన్‌నాయుడు.. పార్లమెంట్‌లో ప్రజాసమస్యలపై ప్రస్తావిస్తూ ప్రత్యేక గుర్తింపు పొందారు. తన తండ్రి దివంగత నేత కింజరాపు ఎర్రన్నాయుడు కంటే చిన్నవయస్సులో కేంద్ర మంత్రి పదవిని పొందారు. దీంతో జిల్లా ప్రజలతోపాటు ఉత్తరాంధ్ర వాసులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. విశాఖలోని ఎయిర్‌పోర్టుతోపాటు విజయనగరం జిల్లా భోగాపురం ఎయిర్‌పోర్టు పనులు అభివృద్ధి దిశగా సాగుతాయని భావిస్తున్నారు. భవిష్యత్తులో కేంద్రమంత్రిగా రామ్మోహన్ నాయుడు మరింత రాణిస్తారని ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు.

● 2014లో అశోక్‌గజపతిరాజుకు..

2014లో ఎన్డీఏ భాగస్వామ్యంలో ఉన్నప్పుడు విజయనగరం పార్లమెంట్ సభ్యుడు పూసపాటి అశోక్‌గజపతిరాజుకు కేంద్ర పౌర విమానయాన మంత్రిత్వ శాఖ కేటాయించారు. ఈయన 2014 మే 26 నుంచి మూడేళ్లపాటు పదవిలో కొనసాగారు. ఆంధ్రప్రదేశ్‌కు ప్రత్యేక హోదా కేటాయించకపోవడంతో అప్పట్లో ఎన్డీఏ నుంచి తెలుగుదేశం పార్టీ వైదొలగింది. దీంతో వెనువెంటనే అశోక్‌గజపతిరాజు 2018 మార్చి 9 న రాజీనామా చేసేశారు. మళ్లీ ఇప్పుడు ఉత్తరాంధ్ర నుంచి పౌర విమానయానశాఖ మంత్రిగా రామ్మోహన్ నాయుడుకు అవకాశం లభించింది.



కేంద్రమంత్రి రామ్మోహన్ నాయుడు



అరసవల్లిలో హుండీ ఆదాయం లెక్కింపు

ఆదిత్యుని హుండీ ఆదాయం రూ.73 లక్షలు

అరసవల్లి, జూన్ 10: ఆరోగ్యప్రదాత అరసవల్లి సూర్యనారాయణస్వామి హుండీల లెక్కింపు సోమవారం జరిగింది. 39 రోజులకుగాను రూ.73,05,873 ఆదాయం లభించినట్టు ఈవో ఎస్.చంద్రశేఖర్ తెలిపారు. శ్రీహరి సేవాసమితి సభ్యులతో ఆలయ అనివెట్టి మండపంలో నిర్వహించిన లెక్కింపులో నోట్ల రూపేణా రూ.70,38,653, చిల్లర ద్వారా రూ.2,67,120 లభించాయి. బంగారం 26 గ్రాములు, వెండి 4.200 కిలోలు, యూఎస్ డాలర్స్ మూడు, రూ.50 శ్రీలంక కరెన్సీ, మలేషియా రింగిట్స్ ఒకటి వచ్చాయి. ఆలయ అనువంశిక ధర్మకర్త ఇప్పిలి జోగి సన్యాసిరావు, ప్రధాన అర్చకులు ఇప్పిలి శంకరశర్మ పర్యవేక్షణలో చేపట్టిన ఈ లెక్కింపులో శ్రీకూర్మం ఆలయ ఈవో జి.గురునాథరావు, దేవదాయశాఖ ఇన్‌స్పెక్టర్ ప్రసాద్ బాబు, టెక్కలి ఈవో మనస్విని, జిల్లా దేవదాయశాఖ సీనియర్ అసిస్టెంట్ బీఎస్ రవికుమార్, ఆలయ అర్చకులు, సిబ్బంది పాల్గొన్నారు.



మాట్లాడుతున్న ఎమ్మెల్సీ రఘువర్మ

విద్యారంగాన్ని సంస్కరించాలి

● ఎమ్మెల్సీ రఘువర్మ

గుజరాతీపేట, జూన్ 10: ఉపాధ్యాయ, ఉద్యోగులకు పీఆర్సీ ప్రకటించేలోగా మధ్యంతర భృతిని కల్పించాలని, విద్యారంగాన్ని సంస్కరించాలని ఉపాధ్యాయ ఎమ్మెల్సీ పాకలపాటి రఘువర్మ కోరారు. శ్రీకాకుళం ఎన్జీహోమ్‌లో సోమవారం నిర్వహించిన కార్యవర్గ సమావేశంలో ఆయన మాట్లాడారు. ప్రభుత్వ పాఠశాలల్లో ఆంగ్ల మాధ్యమానికి సమాంతరంగా తెలుగు మాధ్యమాన్ని పునరుద్ధరించాలన్నారు. ఉన్నత పాఠశాలల్లో విలీనం చేసిన 3,4,5 తరగతులను తిరిగి ప్రాథమిక పాఠశాలల్లో కలపాలన్నారు. ఏపీటీఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కొప్పల భానుమూర్తి మాట్లాడుతూ.. అన్ని పాఠశాలల్లో రాష్ట్ర ప్రభుత్వ సిలబస్‌ను ప్రవేశపెట్టాలన్నారు. ఉపాధ్యాయులకు బోధనేతర పనులను అప్పగించొద్దని, సీపీఎస్ రద్దు చేయాలని కోరారు. కార్యక్రమంలో జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు మజ్జి మదన్‌మోహన్, ఎస్‌పీ అనిల్‌కుమార్, ఉపాధ్యక్షులు పి.అప్పలనాయుడు, బి.డిల్లీశ్వరరావు, కె.గోపాలకృష్ణ, బి.నేతాజీరావు, చావలి శ్రీనివాస్ పాల్గొన్నారు.

● పురావస్తు, దేవదాయశాఖ ఆధీనంలోకి ఆలయం

● ఆక్రమణల తొలగింపునకు అధికారుల చర్యలు

● త్వరలో ప్రారంభం కానున్న అభివృద్ధి పనులు

రాధా గోవిందస్వామికి..

పూర్వ వైభవం వచ్చేనా?

(మెళియాపుట్టి)

184 ఏళ్ల చరిత్ర కలిగిన మెళియాపుట్టి రాధాగోవింద (వేణుగోపాల) స్వామి ఆలయం ఎట్టకేలకు పురావస్తు, దేవదాయశాఖ ఆధీనంలోకి వెళ్లినట్టు బోర్డులు ఏర్పాటు చేశారు. దీంతో ఎట్టకేలకు స్వామికి మంచి రోజులు వచ్చినట్టేనని చెప్పొచ్చు. కొన్నాళ్ల కిందట ఈ ఆలయ దుస్థితిపై.. 'స్వామీ ఊయల మండపం ఉంచరట' శీర్షికతో 'ఆంధ్రజ్యోతి'లో ప్రచురితమైన కథనంపై దేవదాయశాఖ అధికారుల్లో కదలిక వచ్చింది. దీంతో దేవాలయాన్ని దేవదాయశాఖ కమిషనర్ పరిశీలించి.. ఆలయ అభివృద్ధికి రూ.కోటి నిధులు మంజూరు చేస్తున్నట్టు ప్రకటించారు. ఇప్పటివరకు దేవాలయానికి చుట్టుపక్కల ఉన్న కొంతస్థలాన్ని ఓ వైసీపీ నాయకుడు ఆక్రమించాడు. ఆ కొంతమందికి విక్రయించి రూ.కోట్లు గడించాడు. అలాగే ఆలయానికి ఇరువైపులా షాపింగ్‌మాల్స్ ఏర్పాటు చేసి ప్రతినెలా అద్దెల రూపంలో వేలాది రూపాయలు సంపాదిస్తున్నడనే విమర్శలు ఉన్నాయి. ఈ నేపథ్యంలో ఆలయం చుట్టుపక్కల 1.30 ఎకరాలు ఆక్రమణకు గురైందని అధికారులు గుర్తించారు. ఆక్రమణలు తొలగించేందుకు రంగం సిద్ధం చేస్తున్నారు.

ఇదీ చరిత్ర..

మెళియాపుట్టిలో 1840లో పర్లాఖిమిడి మహారాజు వీరేంద్ర ప్రతాప రుద్రదు తన భార్య విష్ణుప్రియ కోరిక మేరకు రాధాగోవింద స్వామి ఆలయాన్ని నిర్మించారు. రాతికట్టుతో ఆకట్టుకునే శిల్పాలతో నిర్మించిన ఈ ఆలయం ఖజురహోగా ప్రసిద్ధి చెందింది. గోపురం 108 తామర పువ్వులతో ప్రత్యేక ఆకర్షణగా నిలుస్తుంది. రాధాగోవిందస్వామిని భక్తులు కొలుస్తూ.. ఏటా డోలోత్సవాలు కూడా నిర్వహిస్తున్నారు. కాగా.. 30ఏళ్ల కిందట ఈ ఆలయ భూములు కొంతమందికి చేతికి చిక్కడంతో.. ఆలయ ఆదరణ తగ్గుతోంది. ఈ క్రమంలో కొంతమంది భక్తులు చందాలు వేసుకుని ఏటా డోలోయాత్ర నిర్వహిస్తున్నారు. కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో ఈ ఆలయాన్ని దేవదాయశాఖ ఆధీనంలోకి తీసుకోవాలని వినతులు సమర్పించారు. దీనికి సంబంధించిన భూముల వ్యవహారం కూడా హైకోర్టులో పెండింగ్‌లో ఉంది.



రాధాగోవిందస్వామి ఆలయం



ఆలయం ఎదుట దేవదాయ శాఖ ఏర్పాటు చేసిన బోర్డు

తొమ్మిదేళ్లయినా.. దొంగలు దొరకలే

2015 నవంబరు 3న రాధాగోవిందస్వామి ఆలయంలో దొంగలు పడి.. సుమారు రూ.50లక్షల విలువైన పంచలోహ విగ్రహాలను చోరీ చేశారు. దీనిపై పోలీసులకు ఫిర్యాదు చేయగా.. క్లూస్‌టీమ్, డాగ్‌స్క్వాడ్‌తో పరిశీలించారు. కాగా నేటికీ దొంగలు దొరకలేదు. ప్రైవేటు వ్యక్తుల చేతిలో ఆలయం ఉండడమే దొంగలు తప్పించుకుంటున్నారనే విమర్శలు వెల్లువెత్తుతున్నాయి.

1991లోనే పురావస్తు శాఖ గెజిట్ విడుదల

చరిత్ర గల ఆలయాలను పరిరక్షించాలనే ఉద్దేశంతో పురావస్తుశాఖ రాష్ట్రంలో ఉన్న కొన్ని దేవాలయాలను తమ ఆధీనంలోకి తీసుకోవాలని నిర్ణయించింది. ఈ మేరకు వేణుగోపాలస్వామిని కూడా తీసుకునేందుకు 1960 యాక్ట్ ప్రకారం 1991లో గెజిట్ నోటిఫికేషన్ విడుదల చేసినట్టు తెలుస్తోంది. ఈ విషయం బయటకు రాకుండా అధికారులకు ఎంతోకొంత ముట్టచెప్పినట్టు సమాచారం. ఇటీవల ఆలయ భూముల పరిరక్షణకు వచ్చిన దేవదాయశాఖ అధికారులపై కొంతమంది ఆక్రమణదారులు రెచ్చిపోయిన విషయం తెలిసిందే. దీంతో దేవాలయాన్ని ఎలాగైనా రక్షించుకోవాలని అధికారులు భావిస్తున్నారు. ముందుగా ఆలయాన్ని అభివృద్ధి చేసి.. ఆక్రమణలు తొలగించేందుకు సన్నద్ధమవుతున్నారు. వారం రోజులుగా పురావస్తుశాఖ సిబ్బంది ఆలయం చుట్టుపక్కల ఉన్న పిచ్చిమొక్కలను తొలగిస్తున్నారు. త్వరలో కోటి రూపాయలతో ఆలయ అభివృద్ధి పనులు చేయనున్నారు.

అభివృద్ధి చేస్తాం

మెళియాపుట్టిలోని రాధాగోవిందస్వామి ఆలయం దేవదాయశాఖ ఆధీనంలో ఉంది. ఆలయ అభివృద్ధికి రూ.కోటి నిధులు అవసరమని ప్రతిపాదనలు రూపొందించాం. ఈ ఆలయాన్ని 1991లో పురావస్తు శాఖ స్వాధీనం చేసుకుంది. రెండు శాఖల సమన్వయంతో అభివృద్ధి చేస్తాం. బోర్డులతోపాటు ఇప్పటికే హుండీ కూడా ఏర్పాటు చేశాం.

- వాసుదేవరావు,
ఈవో, పాతపట్నం

● ఐదేళ్లూ పట్టించుకోని వైసీపీ ప్రభుత్వం

● రైతులకు తప్పని ఇబ్బందులు ● కూటమి ప్రభుత్వంపైనే ఆశలు

గ్రోయిన్లు ఇలా..

సాగునీరు ఎలా?

(ఇచ్ఛాపురం)

సాగునీటి వనరులపై వైసీపీ ప్రభుత్వం నిర్లక్ష్యం వహించింది. ఐదేళ్లూ వైసీపీ నేతలు కనీసస్థాయిలో రైతుల సమస్యలు పట్టించుకోలేదు. అంతకుముందు టీడీపీ ప్రభుత్వం గ్రోయిన్ల నిర్మాణానికి నిధులు మంజూరు చేయగా.. రివర్స్ టెండరింగ్ పేరిట ఆ పనులను వైసీపీ ప్రభుత్వం నిలిపివేసింది. దీంతో రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఇచ్ఛాపురం మండలంలో 11 గ్రోయిన్ల ద్వారా వేలాది ఎకరాల్లో రైతులు వరి సాగు చేస్తున్నారు. టీడీపీ ప్రభుత్వ హయాంలో గ్రోయిన్ పనులకు నిధులు మంజూరు చేశారు. తమకు సాగునీటి కష్టాలు తొలగిపోతాయని రైతులు సంబరపడ్డారు. కాగా.. 2019లో ఎన్నికలు జరగ్గా.. వైసీపీ అధికారంలోకి వచ్చింది. టీడీపీ హయాంలో ప్రారంభించిన పనులను.. రివర్స్ టెండర్ల పేరిట నిలిపేసింది. దీంతో ఐదేళ్లుగా రైతులు సాగునీటికి ఇబ్బందులు పడుతూనే ఉన్నారు. ప్రస్తుతం 11 గ్రోయిన్లు పాడైనా.. కనీసం పట్టించుకునే నాథుడు లేడని.. సాగునీరు లేక వందలాది ఎకరాల్లో పంటలు నష్టపోతున్నామని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఈ ఏడాది ఖరీఫ్ సాగుకు కూడా నీరందే పరిస్థితి లేదని వాపోతున్నారు.

● బాహుదానదికి అనుకుని ఉన్న బెల్లుపడ కాలువలో చెత్తా చెదారాలు పేరుకుపోయాయి. ఎక్కడికక్కడ పిచ్చిమొక్కలు వెలిశాయి. నదిలో గ్రోయిన్ దెబ్బతినడంతో పంట కాలువల ద్వారా రైతులకు సాగునీరందని పరిస్థితి నెలకొంది. నీటిపారుదలశాఖ అధికారులు కూడా పట్టించుకోకపోవడంతో కాలువలు అధ్వానంగా మారాయి.

● బాహుదానదిపై ఈదుపురం వద్ద పునర్నిర్మించిన కేశుపురం గ్రోయిన్‌పై సుమారు 1500ఎకరాల ఆయకట్టు భూములు ఉన్నాయి. గ్రోయిన్ శిథిలావస్థకు చేరుకోవడంతో సాగునీరందక రైతులు ఇబ్బందులు పడ్డారు. ప్రధానంగా కేశుపురం, నీలావుపుట్టుగ, సన్యాసిపుట్టుగ, బూర్జపాడు, డొంకూరు, చిన్నలక్ష్మీపురం, శివకృష్ణాపురం, పెద్దలక్ష్మీపురం గ్రామాల రైతులు నాలుగేళ్లుగా సాగుకు దూరమయ్యారు. ఖరీఫ్ సీజన్‌లో రైతులంతా ఏటా చందాలు వేసుకుని ఇసుక బస్తాలతో తాత్కాలికంగా గ్రోయిన్ ఏర్పాటు చేసుకుంటున్నారు. అవి కొద్దిరోజులకే కొట్టుకుపోవడంతో మళ్లీ ఇబ్బందులు పడుతున్నారు. ప్రస్తుతం టీడీపీ మళ్లీ అధికారంలోకి రావడంతో.. ఈ ప్రభుత్వంపైనే రైతులు ఆశలు పెట్టుకుంటున్నారు. సాగునీటి సమస్య పరిష్కారానికి చర్యలు చేపట్టాలని కోరుతున్నారు.



ఈదుపురం గ్రోయిన్ వద్ద సొంత నిధులతో పనులు చేస్తున్న రైతులు (ఫైల్)

ప్రతిపాదనలు పంపాం

ఇచ్ఛాపురం మండలంలో 11 గ్రోయిన్ల మరమ్మతులకు సంబంధించి రూ.20కోట్లతో గతేడాది ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపాం. ఇప్పటివరకూ ఎటువంటి నిధులు మంజూరు కాలేదు. దీంతో పనులు చేపట్టలేకపోతున్నాం. ప్రధానంగా నదిలో ఇసుక తవ్వకాలు జోరుగా చేపడుతుండడంతో కాలువల గుండా వరద నీరు వెళ్లటం లేదు. అప్పుడప్పుడు రైతులు శ్రమదానం చేసి వరద గట్టు వేసుకుంటున్నారు.

- మధుసూదన పాణిగ్రాహి, ఇరిగేషన్ ఏఈ



మూలకు చేరాయి

వైసీపీ ప్రభుత్వ నిర్లక్ష్యం కారణంగా బెల్లుపడ, ఈదుపురం గ్రోయిన్లు మూలకు చేరాయి. బెల్లుపడ ఆయకట్టు పరిధిలో 1500 ఎకరాలకు పంటలు పూర్తిగా నాశనమయ్యాయి. గ్రోయిన్ల మరమ్మతులకు నిధులు మంజూరు చేస్తామన్న వైసీపీ నేతల హామీ.. ప్రకటనకే పరిమితమైంది.

- ఆశి జీవులు రెడ్డి, ఇచ్ఛాపురం

ప్రత్యేక దృష్టి సారించాలి

బాహుదానదిలో కట్టిన బెల్లుపడ గ్రోయిన్ 2018లో వరదలకు పూర్తిగా కొట్టుకుపోయింది. అప్పటి టీడీపీ ప్రభుత్వం తక్షణమే రూ.5లక్షలు మంజూరు చేయగా.. పనులు చేపట్టారు. తర్వాత అధికారంలోకి వచ్చిన వైసీపీ ప్రభుత్వం గ్రోయిన్ల విషయం పట్టించుకోలేదు. మళ్లీ వరదలు రావడంతో బెల్లుపడ గ్రోయిన్‌తోపాటు.. సమీపంలోని ఈదుపురం గ్రోయిన్ కూడా కొట్టుకుపోయాయి. గ్రోయిన్ల నిర్మాణంపై టీడీపీ ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించాలి.

- రెయ్యి జానకిరావు, ఇచ్ఛాపురం



● ఏటా సొంత నిధులతో ..

గ్రోయిన్ల నిర్మాణానికి ఏటా సొంత నిధులు ఖర్చు చేస్తున్నాం. గతేడాది కలెక్టర్ స్పందించి రూ.28లక్షలు మంజూరు చేశారు. కానీ నిర్మాణ పనుల్లో నాణ్యత పరిశీలన, బిల్లుల చెల్లింపుపై దృష్టి సారించలేదు. దీంతో నాసిరకంగా పనులు చేపట్టారు. పెద్దపెద్ద వరదలకు గ్రోయిన్లు కొట్టుకుపోవడంతో సాగునీటికి అవస్థలు పడుతున్నారు.

- దున్న లోకనాథం, డొంకూరు

అంతన్నారు.. ఇంతన్నారు!

● పనులు గోరంత.. ప్రచారం కొండంత

● ఇదీ మూలపేట గ్రీన్‌ఫీల్డ్ పోర్టు తీరు

(టెక్కలి)

'మూలపేట గ్రీన్‌ఫీల్డ్ పోర్టు పనులు శరవేగంగా సాగుతున్నాయి. ఈ పనులు పూర్తయితే పెద్దఎత్తున అభివృద్ధి సాధ్యమవుతుంది' అంటూ ఎన్నికలకు ముందు వైసీపీ నాయకులు ఆర్భాట ప్రకటనలు చేశారు. కాగా.. ఆ ప్రకటనలకు.. వాస్తవ పరిస్థితికి పొంతనలేకుండా పోయింది. గోరంత పనులు చేపట్టగా.. కొండంత ప్రచారం చేశారనే విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. సంతబొమ్మాళి మండలం మూలపేటలో గతేడాది ఏప్రిల్ 19న అప్పటి సీఎం జగన్మోహన్‌రెడ్డి.. రూ.4,361.91 కోట్లతో గ్రీన్‌ఫీల్డ్ పోర్టుకు శంకుస్థాపన చేశారు. ఇప్పటివరకూ 580మీటర్ల నార్త్‌బ్రేక్ పనులు పూర్తయ్యాయి. సౌత్‌బ్రేక్‌కు సంబంధించి 2,455 మీటర్ల పనులకుగానూ.. సుమారు 1,700మీటర్ల బండింగ్ పనులు మాత్రమే జరిగాయి. ఇటీవల తుఫాన్ ప్రభావంతో అలల ఉధృతికి సౌత్‌బ్రేక్ బండింగ్ పనుల్లో డొల్లతనం బయటపడింది. ఫిల్టర్‌స్కాన్, పెద్దరాళ్లు, ఆర్మోర్, ఇన్‌డోపాట్ వంటి పనులు పూర్తిస్థాయిలో జరగలేదు. దీంతో సౌత్‌బ్రేక్ బండింగ్‌పై ఉన్న ఇసుక కరిగిపోయింది. ఈ పోర్టు ప్రాంతానికి నాలుగుటన్నులు, ఆరుటన్నులు, ఏడుటన్నులు బరువు గల 70వేల ఇన్‌డోపాట్స్ ఏర్పాటు చేయాల్సి ఉన్నా.. ఇప్పటివరకు సుమారు 14వేల వరకు మాత్రమే చేయగలిగారు. బెర్తుల నిర్మాణం కోసం 600 వరకు ఫైల్స్‌కుగానూ 400 వరకే వేసినట్లు తెలుస్తోంది. ఫైల్స్ దగ్గర బీములపై డెక్‌స్లాబ్‌లు కూడా అరకొర మాత్రమే వేశారు. డ్రెడ్జింగ్(ఇసుక తవ్వకం) పేరిట సుమారు రూ.240కోట్లు ఖర్చు చేసినా అరకొరగా పనులు సాగాయి.

● ఎన్నికల సమయంలో దీనిపై వైసీపీ విస్తృత ప్రచారం చేసింది. అప్పటి మంత్రులు గుడివాడ అమర్‌నాథ్, సీదిరి అప్పలరాజు, వైసీపీ ముఖ్యనాయకులు సుబ్బారెడ్డి తదితరులు పోర్టు సందర్శించారు. పెద్ద ఎత్తున అభివృద్ధి పనులు జరుగుతున్నాయంటూ ప్రచారం చేశారు. మరోవైపు ఎమ్మెల్సీ దువ్వాడ శ్రీనివాస్ కూడా స్థానిక నేతలతో కలిసి పోర్టు పనులు పరిశీలించారు. ఇక అందరికీ ఉద్యోగావకాశాలు కల్పిస్తామంటూ ఊదరగొట్టారు. ఇదంతా ఆర్భాటపు ప్రచారమేనని తేలిపోయింది. ఇదిలా ఉండగా ఇప్పటివరకూ సుమారు రూ.800కోట్ల వరకు బిల్లులు చేయించుకున్నట్టు తెలుస్తోంది. ఈస్థాయిలో పనులు మాత్రం జరగలేదనే ఆరోపణలు ఉన్నాయి.

● మరోవైపు ఇప్పటికీ పోర్టు రైల్వేలైన్‌కు సంబంధించి భూసేకరణ ప్రక్రియలో భాగంగా రైతులకు పరిహారం చెల్లించలేదు. పోర్టుకు సంబంధించి 293.97 ఎకరాల ఉప్పు భూముల వ్యవహారం కూడా తేలాల్సి ఉంది. అలాగే చిన్న తుఫాన్లకే సౌత్‌బ్రేక్ పనులు దెబ్బతినడంతో ఆందోళన నెలకొంది. పోర్టు పనులపై స్థానికుల్లో నీలినీడలు కమ్ముకుంటున్నాయి. టీడీపీ ప్రభుత్వం పోర్టు పనులపై దృష్టి సారించి.. ఉపాధి అవకాశాలు కల్పించాలని పలువురు కోరుతున్నారు.



సౌత్‌బ్రేక్ గట్టు పనులు ఇలా..

సివిల్స్ ప్రిలిమ్స్

దిక్సూచి DIKSUCHI

GS Mock Questions

1. Consider the following statements about Madurai, the capital city of the Pandya kingdom:
1. It has been described in Maduraikkanchi as a large grand city, enclosed by walls on three sides and the cauvery river on the fourth side.
2. The Arthasastra mentions it as a centre of fine cotton textiles.
3. Other literary sources describe it as a major craft centre.
Which of the statements given above is correct?
a. 1 only b. 2 and 3 only c. 1 and 2 only d. 1, 2 and 3

2. Consider the following statements about the Jorwe culture of the Deccan:
1. It covers practically the whole of modern Maharashtra except the coastal Konkan district.
2. The Pravara-Godavari valleys seem to have been the nuclear zone.
3. The large sited if this culture yields evidence of shifting agriculture.
Which of the statements given above is correct?
a. 1 only b. 1 and 2 only c. 2 and 3 only d. 1, 2 and 3



3. Man Kautuhal, a work on music, was prepared under the aegis of
a. Raja Man Singh of Gwalior b. Tansen
c. Meerabai d. Amir Khusrau

4. Which one of the following was not a part of the action programme of the Non - cooperation Movement?
a. The congress organization was to the reach down the village and the Mohalla level.
b. Boycott of government affiliated schools and colleges.
c.Taking control of the law and order machinery of the state by the Congress working committee.
d. Surrender of titles and honors given by the government

5. In the context of the Geological Survey of India (GSI) discovering vanadium reserves in India, consider the following statements:
1. Vanadium is an abundant element in the earth's crust.
2. Vanadium is listed as one of the 30 critical minerals.
3. Titanomagnetite is the ore of vanadium.
4. India has the highest reserves of vanadium, while Brazil is the world's largest exporter of vanadium.
How many of the statements given above is correct?
a. Only One b. Only two c. Only three d. All four

6. With reference to the Bochasanwasi Akshar Purushottam Swaminarayan Sanstha Mandir, recently inaugurated at Abhu Dhabi, consider the following statements:
1. It is built in the traditional Vesara style of architecture.
2. Temple is surrounded by 'Dome of Harmony' and 'Dome of Peace.
3. The temple has been built using cement.
4. The temple houses seven shrines.
Which of the statements given above are correct
a) 1 and 3 only b) 1, 2 and 3 only
c) 2 and 3 only d) 2 and 4 only

7. With reference to the Bharat Ratna award, consider the following statements:
1. It is India's highest literary award.
2. The announcement of award recipients usually occurs annually on India's Independence Day.
3. The recommendations for Bharat Ratna are made by the Prime Minister to the President.
How many of the statements given above are correct?
a) Only one b) Only two c) All three d) None

8. With reference to Subika painting, consider the following statements:
1. It is a style of painting which is linked to the Meitei community's cultural history.
2. These paintings traditionally use handmade paper created from the bark of specific trees. Which of the statement(s) given above is/are correct?
a) 1 only b) 2 only c) Both 1 and 2 d) Neither 1 nor 2

9. Which of the following cities was recently added to UNESCO's Creative Cities Network (UCCN)?
a) Gwalior b) Junagadh c) Chittor d) Rishikesh

10. Match List 1 and List 2 and select the correct answer using the code given below the lists:

List 1 (Political idea)	List 2 (Thinker)
A. Human beings, unlike All other objects, posses Dignity	1. Aung San Suu Kyi
B. It is Swaraj when we learn To rule ourselves	2. Subhas Chandra Bose
C. Freedom implies not only emancipation from political bondage but also, equal distribution of wealth	3. Immanuel Kant
D. For me real freedom is freedom from fear	4. Mahatma Gandhi

Code:

	A	B	C	D
a)	3	2	4	1
b)	1	4	2	3
c)	3	4	2	1
d)	1	2	4	3

11. Renowed classical singer Prabha Atre, who passed away recently,was an expotent of which of the following gharanas?
a. Kirana Gharana b. Patiala Gharana
c. Gwalior Gharana d. Agra Gharana

12. At which of the following places was diamond mining carried put during the Delhi Sultanate period?
a) Awadh b) Khambat c) Panna d) Laknauthi

13. Consider the following the pairs:

S.no.	Author	Contribution
1.	Dandin	Nitisara
2.	Kamandaka	Dashakumara charitha
3.	Vishakadatta	Mudrarakshasa
4.	Patanjali	Mahabhashya

How many of the following pairs is /are correctly matched?
a. Only one b. Only two c. Only three d. All four

14. Consider the following pairs:

S.No.	Location	Leader
1.	Malabar	C.Rajagopalachari
2.	Orissa	Bonsa Majhi
3.	Dharsana	Imam Sahib

How many of the following pairs is /are correctly matched?
a. Only one b. Only two c. Only three d. All four

15. With reference to the colonial history of India, consider the following statements:
1. The Frazer Commission on Police Reforms was established during the Viceroyalty of Lord Curzon.
2. Lord Curzon appointed the MacDonnell Commission to enquire into the results of famine operations.
3. The 'Kitchener Controversy', during the Viceroyalty of Lord Curzon, was related to the military reforms.
How many of the above statements is/are incorrect?
a. Only one b. Only two c. All three d.None

16. With reference to the Silkyara Bend -Barkot Tunnel, consider the following statements:
1. The silkyara Bend -Barkot Tunnel is being implemented through National Highways and Infrastructure Development Corporation Ltd. (NHIDCL).
2. Is falls along the National Highway (NH)-205.
3. It is a part of the 'Chardham Mahamarg Pariyojana'.
How many of the above statements is/are correct?
a. Only one b. Only two c.All three d. None

17. With reference to Lake Victoria, consider the following statements:
1. The lake 's area is divided among Tanzania, Uganda and Kenya, and Uganda occupies the maximum area of the lake.
2. The Equator passes through Lake Victoria.
3. The Kagera river drains into Lake Victoria.
How many of the above statements is /are correct?
a. Only one b. Only two c. All three d. None

ANSWERS

1. b 2. c 3. a 4. c 5. b 6. d 7. a 8. c 9. a 10. c 11. a 12. c 13. b 14. a 15. d 16. a 17. b


Prepared by : CSB Academy, Hyderabad

మరి కొన్ని ప్రశ్నలు 'దిక్సూచి' వెబ్ పేజీలో.. సమాచారం కోసం ఈ క్యూఆర్ కోడ్ స్కాన్ చేయండి. లేదా ఈ కింది యూఆర్ఎల్ https://ejyothy.com/kgTTMK5లో చదవండి.



బ్లాక్ బస్టర్ కాంబినేషన్.. మరోసారి!

నందమూరి బాలకృష్ణ, దర్శకుడు బోయపాటి శ్రీనివాస్.. ఈ కాంబినేషన్‌కు తెలుగు చిత్ర పరిశ్రమలో ప్రత్యేకమైన గుర్తింపు ఉంది. వీరిద్దరూ కలసి చేసిన 'సింహా', 'లెజెండ్', 'అఖండ' చిత్రాలు బ్లాక్ బస్టర్ హిట్ అయి, అత్యధిక వసూళ్లు సాధించి, సెన్సేషన్ క్రియేట్ చేశాయి. వీరిద్దరి కలయికలో మరో సినిమా ఎప్పుడా అని ఎదురు చూసేలా చేశాయి. ఆ ఎదురు చూపులకు తెర దించుతూ ఈ సినిమా వివరాలను బాలకృష్ణ పుట్టిన రోజు సందర్భంగా సోమవారం ప్రకటించారు. 'లెజెండ్' చిత్రాన్ని నిర్మించిన రామ్ ఆచంట, గోపీచంద్ ఆచంట ఈ భారీ సినిమాను నిర్మించనున్నారు. బాలకృష్ణ చిన్న కుమార్తె తేజస్విని ఈ చిత్రానికి సమర్పకురాలు. ఈ సందర్భంగా విడుదల చేసిన పోస్టర్ డివోషనల్ టచ్‌తో ఉంది. ఎర్రటి సూర్యుడు, పడుతున్న తోక చుక్కలు చూస్తుంటే బాలకృష్ణతో బోయపాటి మరో పవర్‌ఫుల్ సినిమా తీయబోతున్నారని అర్థమవుతుంది. అంతే కాదు బాలకృష్ణ కెరీర్‌లోనే అత్యంత భారీ బడ్జెట్ సినిమా ఇదే. దీనికి సంబంధించిన పూర్తి వివరాలు త్వరలో వెల్లడిస్తామని నిర్మాతలు చెప్పారు.



మరో పవర్‌ఫుల్ పాత్రలో బాలయ్య

నందమూరి బాలకృష్ణ సినిమా అంటేనే తెలుగు నాట ఉండే సందడే వేరు. ఇప్పుడు ఆయనతో చేతులు కలిపారు దర్శకుడు బాబీ కొల్లి. మాస్‌ని మెప్పించే కథాంశంతో ఆయన రూపొందిస్తున్న చిత్రం గ్లింప్స్‌ను బాలకృష్ణ పుట్టినరోజు సందర్భంగా విడుదల చేశారు. ఇందులో బాలకృష్ణ పాత్ర పవర్‌ఫుల్‌గా ఉండబోతోందని గ్లింప్స్‌ను చూస్తే అర్థమవుతుంది. 'జాలి, దయ, కరుణ లాంటి పదాలకు అర్థం తెలియని అసురుడు' అంటూ ఓ పవర్‌ఫుల్ డైలాగ్‌తో బాలకృష్ణ పాత్రను పరిచయం చేశారు. సెల్ఫిష్‌గా ఉంటూ అసలు సిసలు వయలెన్స్ చూపించే పాత్రలో బాలకృష్ణ కనిపించనున్నారు. తెలుగులో విజయవంతమైన చిత్రాలు నిర్మించే సంస్థల్లో ఒకటైన సితార ఎంటర్‌టైన్‌మెంట్స్ ఈ చిత్రాన్ని భారీ స్థాయిలో నిర్మిస్తోంది. సూర్యదేవర నాగవంశీ, సాయి సౌజన్య నిర్మిస్తున్న ఈ చిత్రంలో బాలీవుడ్ నటుడు బాబీ డియోల్ విలన్‌గా నటిస్తున్నారు. థమన్ సంగీతం, విజయ్ కార్తిక్ సినిమాటోగ్రఫీ అందిస్తున్నారు.

విజయ్ సేతుపతి నట విశ్వరూపం చూస్తారు



తమిళ నటుడు విజయ్ సేతుపతి నటించిన 50వ చిత్రం 'మహారాజా'. అనురాగ్ కశ్యప్, మమతా మోహన్‌దాస్, అభిరామి కీలక పాత్రలు పోషించారు. నిథిలన్ స్వామినాథన్ దర్శకత్వంలో సుధన్ సుందరమ్, జగదీశ్ పళనిసామి నిర్మించిన ఈ చిత్రం ఈ నెల 14న విడుదలవుతోంది. సోమవారం ఈ సినిమా ప్రీ రిలీజ్ ప్రెస్ మీట్ నిర్వహించారు. ఈ సందర్భంగా హీరో విజయ్ సేతుపతి మాట్లాడుతూ "ఈ సినిమా విజయంపై అంతా నమ్మకంగా ఉన్నాం. తెలుగు ప్రేక్షకులందరికీ ఈ సినిమా నచ్చుతుంది" అని చెప్పారు. "మాస్, క్లాస్ ప్రేక్షకుల్ని అలరించే ఫ్యామిలీ ఎంటర్టైనర్ 'మహారాజా'. విజయ్ సేతుపతి నటవిశ్వరూపం ఇందులో చూస్తారు" అని నిర్మాత ఎన్వీ ప్రసాద్ అన్నారు. ఈ చిత్రానికి ఎడిటర్: ఫిలోమిన్ రాజ్, డీఓపీ: దినేశ్ పురుషోత్తమన్, సంగీతం: బి.అజనీశ్ లోక్‌నాథ్, ఎగ్జిక్యూటివ్ ప్రొడ్యూసర్: ఎ.కుమార్.

విడుదలకు సిద్ధమైన రాజావారు



జూనియర్ ఎన్టీఆర్ బావమరిది నార్నే నితిన్, సంపద హీరోహీరోయిన్లుగా నటించిన చిత్రం 'శ్రీశ్రీశ్రీ రాజావారు' చిత్రం సెన్సార్ పూర్తి చేసుకుని విడుదలకు సిద్ధమైంది. సతీశ్ వేగేశ్న దర్శకత్వంలో చింతపల్లి రామారావు ఈ సినిమాను నిర్మించారు. ఆయన మాట్లాడుతూ 'అన్ని కమర్షియల్ అంశాలు కలిగిన సినిమా ఇది. దర్శకుడు సతీశ్ చిత్రాన్ని చక్కగా తీర్చిదిద్దారు. ప్రతి ఒక్కరినీ ఎంటర్‌టైన్ చేసే సినిమా ఇది. చిత్రం బాగుందని సెన్సార్ సభ్యులు ప్రశంసించారు. త్వరలో విడుదల చేస్తాం' అని చెప్పారు. రావు రమేశ్, నరేశ్, రఘు కుంచె, ప్రవీణ్, రచ్చ రవి తదితరులు నటించిన ఈ చిత్రానికి పాటలు: ప్రియమణి, సంగీతం: కైలాష్ మీనన్, ఫొటోగ్రఫీ: దాము నర్రావుల, సమర్పణ: రంగాపురం రాఘవేంద్ర.

అద్భుతమైన కల 'కల్కి'



అందరూ ఎప్పుడెప్పుడా అని ఆసక్తిగా ఎదురుచూస్తున్న సినిమా 'కల్కి 2898 ఏడీ'. ప్రభాస్ నటించిన ఈ పాన్ ఇండియా ప్రాజెక్ట్‌కు నాగ్‌అశ్విన్ దర్శకత్వం వహించగా, అశ్వనీదత్ నిర్మించారు. అమితాబ్ బచ్చన్, కమల్ హాసన్, రాజేంద్రప్రసాద్, పశుపతి, దీపికా పదుకోనే, దిశా పటానీ కీలక పాత్రలు పోషించారు. ఈ నెల 27న సినిమాను ఐదు భారతీయ భాషలతో పాటు ప్రపంచవ్యాప్తంగా మరిన్ని భాషల్లో విడుదల చేయనున్నారు. సోమవారం ఈ సినిమా ట్రైలర్‌ను విడుదల చేశారు. అత్యద్భుత సాంకేతిక విలువలతో విజువల్ వండర్‌లా ఉన్న ఈ ట్రైలర్‌లోని వీఎఫ్ఎక్స్ షాట్స్, డైలాగ్స్, నటీనటుల పర్ఫామెన్స్, నేపథ్య సంగీతం మరో స్థాయిలో ఉన్నాయి. ట్రైలర్ విడుదల చేసిన అనంతరం దర్శకుడు నాగ్‌అశ్విన్ మాట్లాడుతూ "ఒక దర్శకుడిగా నాకు ఇండియన్ మైథాలజీ, సైన్స్ ఫిక్షన్ అంటే చాలా ఇష్టం. ఈ సినిమాలో ఆ రెండింటినీ మిక్స్ చేశాను. ఈ ప్రయోగం థియేటర్లలో సినిమాను చూసే ప్రేక్షకులకు సరికొత్త అనుభూతిని ఇస్తుంది. ఈ సినిమా ఒక అద్భుతమైన కలలాంటిది. ఆ కలను తెరపైకి తెచ్చేందుకు చాలా సమయం పట్టింది. ఈ ప్రయాణంలో చిత్ర బృందం పడిన శ్రమ అంతా ఇంతా కాదు. టీమ్ అంతా ప్రాణం పెట్టి పనిచేయడంతోనే ఈ సినిమా అవుట్‌పుట్ అనుకున్న దానికంటే పది రెట్లు బాగా వచ్చింది" అని అన్నారు.



ఇది నా అదృష్టం

'సీతయ్య', 'లాహిరి లాహిరి లాహిరిలో', 'దేవదాసు' వంటి బ్లాక్‌బస్టర్స్‌కు దర్శకత్వం వహించిన డైరెక్టర్ వై.వీ.ఎస్.చౌదరి. దాదాపు 9 ఏళ్ల గ్యాప్ తర్వాత ఆయన ఓ చిత్రానికి దర్శకత్వం వహిస్తున్నారు. వై.వీ.ఎస్.చౌదరి సతీమణి యలమంచలి గీత ఈ సినిమాను నిర్మిస్తున్నారు. సోమవారం నందమూరి బాలకృష్ణ పుట్టినరోజు సందర్భంగా ఈ సినిమాను ఆయన ప్రకటించారు. ఇంకా టైటిల్ ఖరారు కాని ఈ చిత్రంతో నందమూరి జానకిరామ్ తనయుడు నందమూరి తారకరామారావు కథానాయకుడిగా పరిచయమౌతున్నారు. ఈ సందర్భంగా డైరెక్టర్ వై.వీ.ఎస్.చౌదరి మాట్లాడుతూ "మంచి కథతో మీ ముందుకు వస్తున్నాను. నందమూరి వంశం నుంచి నాలుగో తరానికి చెందిన నటుడ్ని పరిచయం చేస్తున్నందుకు ఆనందంగా ఉంది. నిజానికి ఇది నా అదృష్టంగా భావిస్తున్నాను. నా ప్రతీ సినిమాలాగే ఇందులోనూ సంగీతానికి, సాహిత్యానికి పెద్దపీట ఉంటుంది. త్వరలోనే ఈ సినిమాలోని హీరోని, హీరోయిన్‌ను, మిగతా చిత్ర బృందాన్ని పరిచయం చేస్తాను" అని చెప్పారు. ఈ చిత్రానికి ఎగ్జిక్యూటివ్ ప్రొడ్యూసర్: రమేశ్ అత్తిలి.

'చిత్రజ్యోతి'లో మరిన్ని ఆసక్తికర కథనాల కోసం ఈ క్యూఆర్ కోడ్ స్కాన్ చేయండి. లేదా ఈ కింది యూఆర్ఎల్ https://ejyothy.com/Q2Rov6p లో చదవండి.

నిరాడంబర వ్యక్తి బాలకృష్ణ

- పట్టణాల్లో బాలయ్య పుట్టిన రోజు వేడుకలు
- కేక్‌లు కట్ చేసి, సేవా కార్యక్రమాలు చేసి..
- సందడి చేసిన టీడీపీ నేతలు, అభిమానులు

నరసన్నపేట: సినీనటుడు, హిందూపురం నుంచి హ్యాట్రిక్ సాధించిన ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ జన్మదిన వేడుకలు జిల్లాలో పలు ప్రాంతాల్లో సోమవారం నిర్వహించారు. కేక్‌లు కట్ చేసి, సేవా కార్యక్రమాలు చేపట్టారు. నరసన్నపేట టీడీపీ కార్యాలయంలో ఎమ్మెల్యే బగ్గు రమణమూర్తి కేక్ కట్‌చేసి పంచిపెట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. సినీ నటుడు, ఎమ్మెల్యే నంద మూరి బాలకృష్ణ నిరాడంబర వ్యక్తి అని అన్నారు. ఎన్టీఆర్ వారసుడిగా సినీ, రాజ కీయ రంగాల్లో సత్తా చాటి ఆదర్శనీయంగా నిలిచారన్నారు. కార్యక్రమంలో రావాడ గణపతిరావు, టీడీపీ నాయకులు శిమ్మ చంద్ర శేఖర్, ఎంవీ నాయుడు, గొద్దు చిట్టిబాబు, ఉణ్న వెంకటేశ్వరరావు, పీస కృష్ణ, సాసుపల్లి కృష్ణబాబు, బలగ భారతి, గుణుపురం రామలక్ష్మి, బైరి భాస్కరరావు, రోణంకి కృష్ణం నాయుడు, బోయన ఆనంద్, సతీష్, సరియాపల్లి మధు, జామి వెంకట్రావు తదితరులు పాల్గొన్నారు.



నరసన్నపేట: కేక్ కట్ చేస్తున్న ఎమ్మెల్యే బగ్గు రమణమూర్తి

జనార్దన్, బాసి వాసు, గణేష్, రామ్‌కుమార్, కూన రామారావు, సురకాసి వెంకటరావు, లొట్టి సూరిబాబు, కోటి తదితరులు పాల్గొన్నారు.

సందడిగా బాలకృష్ణ బర్త్‌డే

అరసవల్లి: సినీ నటుడు, హిందూపురం ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ జన్మదిన వేడుకలను ఎన్టీఆర్, బాలయ్య, మోక్షజ్ఞ సేవా సంఘం జిల్లా గౌరవాధ్యక్షుడు మాదారపు వెంకటేష్, డేవిడ్ ఆధ్వర్యంలో సోమవారం నిర్వహించారు. ముందుగా ఉమారుద్ర కోటేశ్వరస్వామి ఆలయంలో బాలయ్య పేరు మీద పూజలు చేసి, అక్కడ పేదలకు అల్పాహారం అందజేశారు. అనంతరం స్థానిక ఏడు రోడ్ల జంక్షన్‌లోని ఎన్టీఆర్ విగ్రహం వద్ద కేక్ కట్ చేసి పంచిపెట్టారు. రానున్న రోజుల్లో ఆ యన మరిన్ని విజయాలను అందుకుని, ఉన్నత శిఖరాలకు చేరు కోవాలని వారు ఆకాంక్షించారు. కార్యక్రమంలో సంస్థ ప్రతినిధులు శిల్లా సురేంద్ర, భాస్కర్, దుర్గ, మోహన్, సురేష్, రాజు, మహేష్, ప్రసాద్, వెంకీ, నాయుకులు సలాన మోహనరావు, అనపాల రాజశేఖర్‌రెడ్డి, ఎన్. వెంకట్రావ్, బాస్కరరావు, వై.రాజమోహన్, పరమేష్ తదితరులు పాల్గొన్నారు.



అరసవల్లి: శ్రీకాకుళంలో బాలయ్య పుట్టిన రోజు కేక్‌ను కట్ చేస్తున్న మాదారపు వెంకటేష్, అభిమానులు

మెళియాపుట్టిలో..

మెళియాపుట్టి: సినీ నటుడు, హిందూపురం ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ జన్మదిన వేడుకలను సోమవారం స్థానిక టీడీపీ కార్యాలయంలో నిర్వహించారు. కేక్ కట్ చేసి పంచిపెట్టారు. కార్యక్రమంలో టీడీపీ



పాతపట్నంలో కేక్ కట్ చేస్తున్న టీడీపీ నేతలు, బాలయ్య అభిమాన సంఘ నాయకులు

పాతపట్నంలో..

పాతపట్నం: స్థానిక టీడీపీ కార్యాలయంలో సినీనటుడు, హిందూపురం ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ జన్మదిన వేడుకలు సోమవారం పార్టీ మండల అధ్యక్షుడు పైల బాబ్జీ ఆధ్వర్యంలో నిర్వహించారు. కేక్ కట్ పంచి పెట్టారు. సినీ రంగంతో పాటు రాజకీయంగా రాణిస్తూ ప్రజాభిమానాన్ని చూరగొన్నారని అన్నారు. కార్యక్రమంలో పార్టీ పట్టణ అధ్యక్షుడు సైలాడ సతీష్, నేతలు గోకవలస అశోక్, శ్రీరాం దుర్గాప్రసాద్, నందమూరి అభిమానులు పాల్గొన్నారు.



మెళియాపుట్టిలో కేక్ కట్ చేసి తినిపిస్తున్న టీడీపీ నేతలు

ఆన్‌లైన్‌లో ఇంటర్ మూల్యాంకనం

- తడబాటులో కొందరు అధ్యాపకులు

నరసన్నపేట: ఇంటర్ అడ్వాన్స్‌డ్ సప్లిమెంటరీ పరీక్షల జవాబు పత్రాల మూల్యాంకనం ఈ ఏడాది ఆన్‌లైన్‌లో నిర్వహిస్తున్నారు. ఈనెల 5 నుంచి ఈ ప్రక్రియ ప్రారంభించారు. అయితే అధ్యాపకులకు సొంతంగా పీసీలు, ల్యాప్‌టాప్‌లు లేకపో వడంతో కొందరు వాల్యు యేషన్‌కి దూరంగా ఉన్నారు. అయితే ప్రైవేటు కళాశాలల్లో పనిచేసే అధ్యాపకులు మూల్యాంకనం చేయకుంటే ఈ ఏడాది అడ్మిషన్లు లేకుండా కళాశాలలను బ్లాక్ చేస్తామని ఇంటర్ బోర్డు అధికారులు ఇటీవల హెచ్చరించారు. దీంతో సంబంధిత యాజమాన్యాలు తమ లెక్చరర్లకు మూల్యాంకనానికి సంబంధించిన వివరాలను ఆన్‌లైన్‌లో పొందుపరిచి వారికి కళాశాలల్లో ప్రత్యేకంగా కంప్యూటర్లను ఏర్పాటు చేసి శిక్షణ ఇచ్చారు. అయినా కొందరు అధ్యాప కులకు కంప్యూటర్‌పై అంతగా అవగాహన లేకపోవడంతో ఈ ప్రక్రియ మందకొడిగా సాగుతోంది. ఒక పేపర్ మూల్యాంకనం చేసేందుకు మొదట ఆన్‌లైన్‌లో 15 నిమిషాలు సమయం ఇవ్వ గా జవాబుపత్రం లోని తప్పులు, ఒప్పులను మార్క్ చేసి మార్కులు వేసేందుకు సమయం సరిపోకపోవడం లేదని లెక్చరర్లు ఇంటర్‌బోర్డు ఉన్నతాధికారుల దృష్టికి తీసుకువెళ్లగా ఒక్కో జవాబు పత్రం వాల్యుయేషన్‌కు 30 నిమిషాల వరకు సమయం పెంచారు.



ఆన్‌లైన్‌లో మూల్యాంకనం చేస్తున్న అధ్యాపకులు

- ముందుగా విద్యార్థుల జవాబు పత్రాలను రాష్ట్రంలో ఎంపిక చేసిన కేంద్రాల్లో స్కానింగ్ చేసి ఆన్‌లైన్‌లో నిక్షిప్తం చేశారు. విద్యార్థి వివరాలను గోప్యంగా ఉంచేందుకు పార్ట్-1 కనిపించకుండా స్కానింగ్ చేసి జవాబు పత్రాలను ఆన్‌లైన్‌లో పొందుపరిచారు. వీటిని మూల్యాంకనం లాగిన్ అయిన అధ్యాపకుల సంఖ్య ఆధారంగా జవాబు పత్రాలను ఎంపిక చేసిన అధ్యాపకుల లాగిన్‌కు పంపిస్తున్నారు. మూల్యాంకనం చేసే అధ్యాపకులకు ముందుగా ఐదు జవాబు పత్రాలను ఇచ్చి ఆన్‌లైన్‌లో మూల్యాంకనంపై తర్ఫీదు ఇచ్చారు. ఆ తర్వాత అధ్యాపకులు తమ ఐడీ నెంబరు ఆధారంగా ఇంటి వద్ద నుంచి కాని, కాలేజీలో పీసీ, లాప్‌ట్యాప్‌లో జవాబు పత్రాలను ఓపెన్ చేసి మూల్యాంకనం చేస్తున్నారు. అయితే అధ్యాపకులకు మొదటసారిగా ఆన్‌లైన్‌లో మూల్యాంకనం చేయడంతో కంప్యూటర్‌పై అవగాహన లేక పోవడం కారణంగా కొందరు అధ్యాపకులు తడబాటుకు గురై ఇబ్బందులు పడు తున్నారు. కంప్యూటర్ గాని, ల్యాప్‌టాప్‌తో పాటు కెమెరాను కచ్చితంగా అనుసంధానం చేయ డం, వీటిని ఆపరేట్ చేయడంలో అవగాహన లేకపోవ డంతో ఇబ్బందులు తలెత్తుతున్నా యని పలువురు అధ్యాపకులు పేర్కొంటున్నారు. మూల్యాంకనం ఏ విధంగా చేయాలి, ఏ ప్రశ్నకు ఎన్ని మార్కులు వేయాలి, ఎంత రాస్తే ఎన్ని మార్కులు వేయాలి తెలియజేసే స్కీమ్ ఆఫ్ వేల్యూషన్‌ను ఆన్‌లైన్‌లో చూసి మార్కులు వేయడం మరింత భారంగా ఉందని వారు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

అవగాహన కలిగించాం

ఇంటర్ జవాబు పత్రాలు ఆన్‌లైన్‌లో మూల్యాంకనంపై అవగాహన కలిగించాం. ఆన్‌లైన్‌లో ముందుగా తర్ఫీదు కోసం ఐదు జవాబు పత్రాలను మూల్యంకనం చేసిన తరువాతనే ఒరిజినల్ జవాబు పత్రాలు కనిపిస్తాయి. మొదటిసారిగా కొంత తడబాటు సహజం.

-దుర్గారావు, ఆర్ఐవో, శ్రీకాకుళం

చంద్రబాబును కలిసిన రవికుమార్

ఆమదాలవలస: తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబు నాయుడును ఆమదాలవలస ఎమ్మెల్యే కూన రవికుమార్ సోమవారం ఉండవల్లిలో మర్యాద పూర్వకంగా కలుసుకున్నారు. ఇటీవల జరిగిన ఎన్నికల్లో గెలుపొందడంపై చంద్రబాబు అభినందించారు.



చంద్రబాబు పుష్పగుచ్ఛం ఇస్తున్న రవికుమార్

13న ఆశీల వేలం

హిరమండలం: హిరమండలం మేజర్ పంచాయతీకి సంబంధించి ఈనెల13న ఆశీలు వేలం నిర్వహిస్తున్నట్లు ఈవో వై.ఎస్.ఆర్.మూర్తి తెలిపారు. పంచాయతీ కార్యాలయం వద్ద 13న ఉదయం 11 గంటలకు బహిరంగ వేలం వేస్తున్నామన్నారు. ఈనెల నుంచి వచ్చే ఏడాది మార్చి 31వ తేదీ వరకు ఆశీలు వసూలు చేసుకునేందుకు ఈ వేలం పాట నిర్వహిస్తున్నామన్నారు ఆసక్తి ఉన్న వారు ముందుగా దరావత్తు చెల్లించాలన్నారు. అలాగే గ్రామపంచాయతీ పరిధిలోని హిరమండలం, సుభలయ, ఆర్ఆర్ కాలనీ పీడబ్ల్యూఎస్ పథకాల నిర్వహణ, పైప్‌లైన్ల మరమ్మతులకు ముగ్గురు పంపు ఆపరేటర్ల కోసం కూడా వేలం నిర్వహించడం జరుగుతుందన్నారు.

పాఠశాలల ఖర్చులపై ఆడిట్

హిరమండలం: పాఠశాలల్లో మౌలిక వసతులు కల్పనకై ప్రభుత్వం చేసిన ఎస్ఎంసీ సివిల్ పనులు నిర్వహణలో ఖర్చులపై విధిగా ఆడిట్ చేయించుకోవాలని ఎంఈవో కె.రాంబాబు అన్నారు. సోమవారం స్థానిక ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో నిర్వహిస్తున్న ఆడిట్‌ను పరిశీలించారు. మండలంలోని 8 పాఠశా లలతో పాటు మరో ఐదు మండలాలలోని పాఠశాలకు చెందిన ఖర్చులు, జమలపై ఆడిట్ నిర్వహించడం జరుగుతుందన్నారు. పాఠశాలకు చెందిన రికార్డులు పక్కాగా ఉండాలన్నారు.

మార్కెట్ కమిటీ చైర్‌పర్సన్ రాజీనామా

హిరమండలం: హిరమండలం వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్‌పర్సన్ ఎస్‌.నిరోష తన పదవికి రాజీనామా చేశారు. ఈ మేరకు రాజీనామా పత్రాన్ని సోమవారం మార్కెట్ కమిటీ కార్యదర్శి ఎం.కాలే శ్వరరావుకు అందజేశారు. రాష్ట్రంలో కొత్త ప్రభుత్వం ఏర్పడిన తర్వాత అధ్యక్ష పదవిలో కొనసాగేందుకు మనసు అంగీకరించడం లేదని, దీంతో రాజీనామా చేస్తున్నానని ఆమె తెలిపారు.

ప్రమాణ స్వీకారోత్సవం తిలకించేందుకు ఏర్పాట్లు

పాతపట్నం: నారా చంద్రబాబు నాయుడు సీఎంగా పదవీ ప్రమాణ స్వీకారోత్సవం తిలకించేందుకు పాతపట్నంలో కేఎస్ఎం ప్లాజాలో ఏర్పాట్లు చేస్తున్నట్లు ఎంపీడీవో కె.రామకృష్ణరాజు, తహసీల్దార్ కేఎస్ వీవీ ప్రసాదరావు తెలిపారు. ఈనెల 12న ముఖ్యమంత్రిగా ప్రమాణం చేయనున్నందున ప్రజలంతా తిలకించేందుకు ఈ ఏర్పాట్లు చేస్తున్నట్లు చెప్పారు.

అంగన్‌వాడీ కేంద్రం పరిశీలన

పాతపట్నం: అంతరాబ గ్రామంలోని అంగన్‌వాడీ కేంద్రాన్ని ఎంపీడీవో కె.రామకృష్ణరాజు సోమవారం సందర్శించారు. అంగన్‌వాడీ కేంద్రంలో తరచూ పాములు చొరబడుతున్నాయని గ్రామస్థులు ఆయన దృష్టికి తీసుకువెళ్లగా కేంద్రాన్ని గ్రామ సమీపంలో ఉన్న పాత స్కూల్ భవనంలోకి మార్చేందుకు చర్యలు తీసుకోవాలని ఎంఈవోలకు సూచించినట్లు ఆయన తెలిపారు.

పిల్లలను ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించండి



కరపత్రం ఇచ్చి అవగాహన కలిగిస్తున్న ఉపాధ్యాయులు

సంతబొమ్మాళి: పిల్లలను ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించాలని సంతబొమ్మాళి ఆదర్శ పాఠశాల ఉపాధ్యాయులు కోరారు. ఈ మేరకు సోమవారం ఇంటింటికీ వెళ్లి తల్లిదండ్రులకు అవగాహన కలిగిం చారు. అర్హత గల ఉపాధ్యాయులతో నాణ్యమైన విద్య అందిస్తున్నామని హెచ్ఎం డా.ఎ.రామారావు అన్నారు. ఈ డ్రైవ్‌లో 20 మంది విద్యార్థులను చేర్పించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు అభినాన వెంకట రమణ, సనపల నరసింహమూర్తి, కానూరు ఆనందరావు, శిమ్మన్న తదితరులు పాల్గొన్నారు.

బైపల్లిలో టీడీపీ విజయోత్సవ ర్యాలీ



విజయోత్సవ ర్యాలీలో పాల్గొన్న నేతలు

వజ్రపుకొత్తూరు: రాష్ట్రంలో కూటమి విజయం సాధించడంపై సోమవారం బైపల్లి గ్రామంలో టీడీపీ, జనసేన నేతలు సంయుక్తంగా విజయోత్సవ ర్యాలీ నిర్వహించారు. పార్టీ పంచాయతీ అధ్యక్షుడు చాణుక్య ఆధ్వర్యంలో గ్రామంలో ర్యాలీ నిర్వహించారు. నాయకులు ప్రసన్న, పాపారావు, సాయి, శివ, మహిళలు, యువకులు పాల్గొన్నారు.

పాడి అభివృద్ధికి చర్యలు

వజ్రపుకొత్తూరు: పాడి అభివృద్ధికి చర్యలు తీసుకుంటున్నామని పశు సంవర్ధక శాఖ ఏడీ మట్ట రవికృష్ణ, డాక్టర్ రాజ్‌కిరణ్ అన్నారు. సోమవారం పొల్లాడలో పశువైద్యశిబిరం నిర్వహించారు. 400 పశువులకు జబ్బవాపు, గొంతువాపు, టీకాలు వేశారు. కార్యక్రమంలో సైనూరు మాజీ సర్పంచ్ అట్టాడ రఘు తదితరులు పాల్గొన్నారు.

నేడు న్యాయవిజ్ఞాన సదస్సు

టెక్కలి: టెక్కలి మేజర్ పంచాయతీలో సాలిడ్ వేస్ట్ మేనేజ్‌మెంట్‌పై మంగళవారం ఉదయం 9 గంటలకు న్యాయవిజ్ఞాన సదస్సు నిర్వహించనున్నట్లు జూనియర్ సివిల్ న్యాయాధికారి తేజా చక్రవర్తి సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. పట్టణ ప్రజలు, పారిశుద్ధ్య కార్మికులు, పంచాయతీ సిబ్బంది, హాజరై విజయవంతం చేయాలని కోరారు.

జీడి పరిశ్రమల సమస్యలను పరిష్కరించాలి

- లోకేష్‌ను అభినందించిన సంఘ నేతలు

పలాస: ఆంధ్రప్రదేశ్ జీడి పప్పు ఉత్పత్తిదారుల సంఘం ప్రతినిధులు సోమవారం ఉండవల్లిలో టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్‌ను కలిసి రాష్ట్రంలో జీడి పరిశ్రమలు ఎదుర్కొంటున్న సమ స్యలను వివరించి వాటిని పరిష్కరించాలని కోరారు. ఏపీసీఎంఏ అధ్యక్షుడు ఫణి రాఘవులు, ఉపాధ్యక్షుడు వాసు, మల్లా కాంతారావు, ప్రధాన కార్యదర్శి కె.సుబ్బరాయుడు మాట్లాడుతూ.. ప్రస్తుతం జీడి పరిశ్రమలు సంక్షోభంలో ఉన్నాయని, మద్దతు ధరతో పాటు జీడి పప్పునకు మార్కెట్ సౌకర్యం లేదని, రాష్ట్ర ప్రభుత్వం పరిశ్రమలు, కార్మికులు, రైతులను ఆదుకోవాలని కోరారు. లోకేష్‌కు జీడి పప్పుమాలతో సత్కరించి అభినందించారు. లోకేష్ స్పందిస్తూ.. జీడి పరిశ్రమలకు మద్దతు ఉంటుందని, భవిష్యత్‌లో ఎటువంటి సమస్యలు వచ్చినా పరిష్కరిస్తామని హామీ ఇచ్చినట్లు సభ్యులు తెలిపారు. కార్యక్రమంలో కోశాధికారి మల్లేసు తదితరులు పాల్గొన్నారు.



పలాస: లోకేష్‌ను జీడిపప్పు మాలతో సత్కరిస్తున్న జీడి పరిశ్రమల సంఘం ప్రతినిధులు

లోకేష్‌ను కలిసిన ఎంజీఆర్

కొత్తూరు/ పాతపట్నం: టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్‌ను ఉండవల్లిలోని నివాసంలో పాతపట్నం ఎమ్మెల్యే మామిడి గోవింద రావు (ఎంజీఆర్) సోమవారం మర్యాద పూర్వకంగా కలిశారు. పుష్పగుచ్ఛం అందించారు. ఎంతో నమ్మకంతో ప్రజలు గెలిపించారని, వారి సమస్యల పరిష్కా రంలో ముందుండాలని లోకేష్ ఎంజీఆర్‌కు సూచించారు.



లోకేష్‌తో ఎంజీఆర్

లోకేష్‌కు అభినందన

కవిటి: టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్‌కు మంగళగిరి పార్టీ కార్యాలయంలో ఎమ్మెల్యే బెందాళం అశోక్ కలిశారు. ఈ సందర్భంగా ఇటీవల ఎన్నికల్లో విజయం సాధించడంతో అభినందించారు.



లోకేష్‌కు పుష్పగుచ్ఛం అందిస్తున్న ఎమ్మెల్యే అశోక్

విత్తనాలు కృత్రిమ కొరత సృష్టిస్తే చర్యలు

నరసన్నపేట: విత్తనాలను కృత్రిమ కొరత సృష్టించి అధిక ధరలకు విక్రయిస్తే చర్యలు తీసుకుంటామని ఏవో సునీత హెచ్చరించారు. సోమవారం ఆర్బీకేల్లో విత్తనాలు నమోదు ప్రక్రియను పరిశీలిం చారు. ఈ సందర్భంగా మాట్లా డుతూ.. విత్తనాల కోసం ఆర్బీకేల్లో రైతులు తమ పేర్లను నమోదు చేసుకోవాలన్నారు. విత్తనాలు కొనుగోలు చేసిన తరువాత మొలకశాతం కట్టాలని, విత్తనాల సంచులకు ఉండే ట్యాగ్, సంచులను భద్రంగా ఉంచుకోవాలని రైతులను కోరారు. విత్తనాలను ఎమ్మార్పీ ధరలకే విక్రయించాలని, నిబంధనలు పాటించకుంటే చర్యలు తప్పవన్నారు. కట్టి జనుము, జీలుగు విత్తనాలు రాయితీపై ఇవ్వనున్నట్లు తెలిపారు.

విత్తన దుకాణం తనిఖీ

హిరమండలం: మండలంలోని శాస్త్రులపేటలోని ప్రైవేటు విత్తనాల దుకాణాన్ని సోమ వారం వ్యవ సాయాధికారి సంధ్య తనిఖీ చేశారు. రైతులకు నాణ్యమైన విత్తనాలు ఇవ్వాలని, ప్రభుత్వం నిర్దేశించిన ధరలకే అమ్మాలని సూచించారు. అధిక ధరలకు విక్రయిస్తే చర్యలు తప్పవన్నారు. రైతు భరోసా కేంద్రాల ద్వారా విత్తనాలు అమ్మేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందన్నారు.

విత్తనాల కోసం పేర్లు నమోదుచేసుకోండి

పోలాకి: ఖరీఫ్ సీజన్‌కు సంబంధించి విత్తనాల కోసం సచివాలయాల్లో పేర్లు నమోదు చేసుకోవాలని వ్యవసాయాధికారి చిరంజీవి ఒక ప్రకటనలో తెలిపారు. రైతుపాస్‌పుస్తకం, ఆధార్‌కార్డు, విత్తనాలకోసం నగదు చెల్లించాలన్నారు. మండలంలో 23 సచివాలయ పరిధిలో విత్తనాలను సరఫరా చేస్తామన్నారు. ఇతర వివరాలకు సమీప ఆర్బీకేలకు సంప్రదించాలన్నారు. ● **నందిగాం:** ఖరీఫ్‌కు సంబంధించి వరి విత్తనాల కోసం తమ పేర్లను నమోదు చేసుకోవాలని వ్యవ సాయాధికారి పి.శ్రీకాంత్‌వర్మ సూచించారు. సాంబ, స్వర్ణ, శ్రీకాకుళం సన్నాలు తదితర తొమ్మిది రకాల వరి విత్తనాలు అందుబాటులో ఉన్నాయని, పేర్లు నమోదు చేసుకోవాలని కోరారు.



విత్తనాల దుకాణాన్ని తనిఖీ చేస్తున్న ఏవో

రాష్ట్రస్థాయి రగ్బీ పోటీలకు జట్ల ఎంపిక

టెక్కలి: గుంటూరు జిల్లా బాపట్లలో ఈనెల 15, 16 తేదీల్లో జరగనున్న సీనియర్ మెన్ అండ్ ఉమెన్ రగ్బీ చాంపియన్‌షిప్ పోటీలకు జిల్లా నుంచి జట్లను సోమవారం ఎంపిక చేశారు. స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాల మైదానంలో ఒక్కో జట్టుకు 12 మంది చొప్పున క్రీడా కారులను ఎంపిక చేసినట్లు రగ్బీ అసోసి యేషన్ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు డొంకాన రామ కృష్ణ, పొన్నాడ పార్వతీశం తెలిపారు. ఈ కార్యక్రమాన్ని ప్రిన్సిపాల్ డాక్టర్ టి.గోవిందమ్మ, ఆర్గనైజింగ్ సెక్రటరీ బాడాన నారాయణరావు పర్యవేక్షించగా వ్యాయామ అధ్యాపకులు, పీడీలు ఎన్.జనార్దనరావు, కేకే రామిరెడ్డి, నర్మద, నారీ, సీతయ్య, రఘునాథరావు తదితరులు పాల్గొన్నారు.



ఎంపికైన రగ్బీ జట్లతో ప్రిన్సిపాల్ టి.గోవిందమ్మ, పీడీలు తదితరులు

ఇంటర్నేషనల్ ఆర్బిటర్ నార్మ్ సాధించిన భీమారావు

టెక్కలి: ఇప్పటికే ప్రపంచ చదరంగ సమాఖ్య నుంచి ఫిడే ఆర్బిటర్‌గా వ్యవహరిస్తున్న సనపల భీమారావు ఈనెల 4 నుంచి 9వ తేదీ వరకు పశ్చిమ గోదావరి జిల్లాలో జరిగిన ఇంటర్నేషనల్ ఫిడే రేటింగ్ క్లాసిక్ టోర్నమెంట్‌లో ఆర్బిటర్‌గా వ్యహరించి మొదటి ఇంటర్నేషనల్ ఆర్బిటర్ నార్మ్ సాధించారు. ఈ మేరకు సోమవారం ఆయన మాట్లాడుతూ.. ఈ టోర్నమెంట్‌లో మూడు దేశాల నుంచి 272 మంది క్రీడాకారులు పాల్గొన్నారన్నారు. తాను ఈ నార్మ్ సాధించడం ఆనందంగా ఉందన్నారు.



ఘనంగా మహా రుద్రాభిషేకం

సంతబొమ్మాళి: సంతబొమ్మాళి పాలేశ్వరస్వామి ఆలయంలో మహా రుద్రాభిషేకం సోమవారం ఘనంగా నిర్వహించారు. ఉమా పాలేశ్వరస్వామి వార్షిక కల్యాణోత్సవంలో భాగంగా వేదపండితులు విశ్వనాథ శర్మ, కోటేశ్వర శర్మ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం చేపట్టారు. అంతకుముందు పందిరిరాట వేశారు. మంగళవారం మహా చండీహోమం నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు తెలిపారు.

'రాజ్యాంగ ఉల్లంఘనలతో హక్కులకు భంగం'

పలాసరూరల్: ప్రస్తుత ప్రభుత్వాలు రాజ్యాంగ ఉల్లంఘన లతో హక్కులకు భంగం కలిగిస్తున్నాయని, ఉపా కేసులతో అమాయకులను హింసిస్తున్నారని, దీనికి వ్యతిరేకంగా పోరాటం చేయాల్సిన అవసరం ఎంతైనా ఉందని ప్రజాసంఘాల నాయ కులు అన్నారు. బొడ్డపాడు అమరవీరుల స్మారక మందిరంలో సోమవారం రాజ్యహింస వ్యతిరేక సదస్సును నిర్వహించారు. ఈ సందర్భంగా అరుణోదయ సంస్థ జిల్లా కార్యదర్శి సన్నశెట్టి రాజశేఖర్, సీపీఐఎంఎల్ లిబరేషన్ నాయకులు మద్దిల మల్లేశ్వరరావు, ఏపీసీఎల్‌సీ జిల్లా నాయకులు పత్తిరి దానేసు, సీపీఐఎంఎల్ న్యూడెమోక్రసీ జిల్లా కార్యదర్శి తాండ్ర ప్రకాష్ మాట్లాడుతూ.. ఛత్తీస్‌గఢ్‌లో కగార్ పేరుతో అమాయక గిరిజనులపై మారణ హోమం సాగిస్తున్నారని విమర్శించారు. కేంద్రంలో బీజేపీ ఆర్ఎస్ఎస్‌లు దేశంలో రాజ్యాంగ అంశాలను విచ్ఛిన్నం చేసి నియంతృత్వ పోకడలకు పాల్పడుతున్నాయన్నారు. అన్ని రకాల హింసలకు వ్యతిరేకంగా ఐక్య ఉద్యమాలు చేయాల్సిన అవసరం ప్రజా సంఘాలపై ఉందని, దీనికి రైతులు, కార్మికులు, ఇతర వర్గాలు సైతం సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. సదస్సుకు పీవోడబ్ల్యూ జిల్లా కార్యదర్శి కుసుమ అధ్యక్షత వహించగా, వివిధ సంఘాల ప్రతినిధులు వినోద్, తామాడ సన్యాసిరావు, ఎం.రామారావు, వీరాస్వామి, పిండి వెంకటరావు, పోతనపల్లి అరుణ తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న సీపీఐఎంఎల్ న్యూ డెమోక్రసీ జిల్లా కార్యదర్శి తాండ్ర ప్రకాశ్

బాలుడి మృతిపై విచారణ చేయించండి

టెక్కలి: రావివలస పంచాయతీ చిన్ననారాయణపురానికి చెందిన దాసరి సాయివినీత్ గతనెల 21న పాముకాటుకు గురై మృతిచెందిన ఘటనలో జిల్లా కేంద్ర ఆసుపత్రి వైద్యులు, సిబ్బంది నిర్లక్ష్యం వహించారని, దీనిపై సమగ్ర విచారణ చేసి బాధ్యులపై చర్యలు తీసుకోవాలని మానవ హక్కుల సంఘం ప్రతి నిధులు కోరారు. ఈ మేరకు సోమవారం డీసీహెచ్ఎస్ డాక్టర్ జీవీ రాజ్యలక్ష్మికి వినతిపత్రం అందజేశారు. అలాగే 108 వాహనంలో కూడా సరైన సదుపాయాలు లేకపోవడం వల్ల కూడా కొంత లోపం జరిగిందని ఈ మొత్తం వ్యవహారంపై విచారణ చేసి బాధిత కుటుంబానికి న్యాయం చేయాలని ఆ సంఘ ప్రతినిధులు అనపాన జనార్దనరెడ్డి, పి.చందు, సంజీవరావు కోరారు.

ఘనంగా పాలపోలమ్మ తల్లి ఉత్సవాలు



ఘటాలతో ఊరేగింపులో పాల్గొన్న మహిళలు

టెక్కలి: నర్సింగపల్లి పంచాయతీ కిట్టాలపాడు గ్రామదేవత పాల పోలమ్మతల్లి ఉత్సవాలు సోమవారం ఘనంగా నిర్వహించారు. గ్రామస్థులు ఘటాలు, కలశాలతో ఊరేగింపుగా ఆలయానికి చేరుకుని అమ్మవారికి ప్రత్యేక పూజలు చేసి ముర్రాటలు సమర్పించి చల్లదనం చేశారు. దీంతో ఊరంతా పండగ వాతావరణం నెలకొంది. బంధువులతో గ్రామం కళకళ లాడింది. దశాబ్దకాలం తరువాత గ్రామంలో అమ్మవారి పండగలు ప్రత్యేకతను సంతరించుకున్నాయని స్థానికులు ఆనందం వ్యక్తంచేశారు.

రామ్మోహన్‌కు కేంద్రమంత్రి పదవిపై పలువురి హర్షం

పోలాకి: శ్రీకాకుళం ఎంపీ కింజరాపు రామ్మోహన్ నాయుడుకు కేంద్ర పౌర విమానయానశాఖ మంత్రిగా బాధ్యతలు అప్పగించడంపై పలువురు పార్టీ నాయకులు హర్షం వ్యక్తం చేశారు. ఎంపీగా హ్యాట్రిక్ సాధించిన రామ్మోహన్ కేంద్రమంత్రిగా జిల్లాను మరింత అభివృద్ధి పథంలో తీసుకువెళ్లాలని టీడీపీ నేతలు బైరి భాస్కరరావు, పల్లి సూరిబాబు, పాగోటి అశోక్ కుమార్, ఎంవీనాయుడు, తర్ర లక్ష్మీనారాయణ, పంచిరెడ్డి సింహాచలం, జోల ప్రసాద రావు, రాంబాబు తదితరులు పేర్కొన్నారు. ● **నందిగాం:** శ్రీకాకుళం ఎంపీ కింజరాపు రామ్మోహన్ నాయుడు కేంద్ర పౌర విమానయాన మంత్రిగా నియమితులు కావడంపై టీడీపీ శ్రేణులు హర్షం వ్యక్తం చేశారు. హ్యాట్రిక్ విజయం సాధించి తండ్రికి తగ్గ తనయుడుగా నిలిచి చిన్న వయసులోనే కేంద్రమంత్రిగా బాధ్యతలు చేపట్టడం హర్షించదగ్గ విషయమన్నారు. కేంద్ర మంత్రిగా జిల్లా అభివృద్ధికి బాబాయ్ అచ్చెన్నాయుడుతో కలిసి కృషి చేస్తారన్న ఆశా భావాన్ని వ్యక్తం చేశారు. హర్షం తెలిపిన వారిలో టీడీపీ నేతలు పి.అజయ్‌కుమార్, పి.చంద్ర శేఖర్, ఎం.బాలకృష్ణ, కె.ప్రసాదరావు, టి.ఉమా మహేశ్వరరావు, బి.గిరిబాబు, ఎ.సుదర్శనరావు, బి.శివకృష్ణ, జె.మోహనరావు, ఎల్.బాలాజీ, హరిబాబు, ఎం.లోకనాథం, ఎస్.దామోదరరావు తదితరులున్నారు.

రోడ్డు ప్రమాదంలో ఒకరి మృతి


ఢిల్లేశ్వర్ (ఫైల్)

ఇచ్ఛాపురం: ఈదుపురం వంతెనపై సోమవారం సాయంత్రం జరిగిన రోడ్డు ప్రమాదంలో ఒకరు మృతి చెందగా, మరొకరికి తీవ్రంగా గాయపడ్డాడు. పోలీసులు తెలిపిన వివరాల మేరకు.. సన్యాసిపుట్టుగ గ్రామానికి చెందిన నీలాపు సంతోష్‌కుమార్ గ్రామం నుంచి ద్విచక్ర వాహనంపై ఇచ్ఛాపురం వస్తుండగా, అదే గ్రామానికి చెందిన నందూరి ఢిల్లేశ్వర్ అలియాస్ శంకర్ (42) ఇచ్ఛాపురం నుంచి స్వగ్రామానికి ద్విచక్ర వాహనంపై ఎదురెదురుగా వస్తూ ఢీకొన్నారు. ఈ ఘటనలో తీవ్రంగా గాయపడిన వీరిద్దరిని చికిత్స నిమిత్తం ఇచ్ఛాపురం ప్రభుత్వాసుపత్రికి తరలించారు. అక్కడ చికిత్స పొందుతూ ఢిల్లేశ్వర్ మృతి చెందగా.. సంతోష్‌కుమార్ పరిస్థితి విషమంగా ఉండడంతో మెరుగైన చికిత్స కోసం బరంపురం తరలించారు. రూరల్ పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. కాగా ఢిల్లేశ్వర్ ఒడిశాలోని పితాతోళి గ్రామంలో ఓ ప్రైవేట్ కంపెనీలో వాచ్‌మెన్‌గా పని చేస్తున్నాడు. ఈయనకు భార్య లక్ష్మి, ఇద్దరు పిల్లలు ఉన్నారు.

సముద్రంలో గల్లంతైన వ్యక్తి..

శ్రీకాకుళం క్రైం: స్నేహితులతో కలిసి కుందువానిపేట తీరంలో సముద్ర స్నానానికి వెళ్లి గల్లంతైన వ్యక్తి మృతి చెందాడు. పోలీసులు తెలిపిన వివరాల మేరకు.. అచ్చెన్నపాలెం గ్రామానికి చెందిన అలిగి రాజేష్(33) మృతదేహం సోమవారం మధ్యాహ్నం గార మండలం మొగదలపాడు తీరంలో గుర్తించారు. ఆదివారం సాయంత్రం గల్లంతైన రాజేష్ కోసం పోలీసులు, మత్స్యకారులు వెతుకులాట సాగించారు. అయితే మొగదలపాడులో ఓ మృతదేహం గుర్తించినట్టు గార పోలీసులకు సమాచారం ఇవ్వడంతో వారు అక్కడకు చేరుకుని మృతదేహాన్ని పరిశీలించగా రాజేష్‌గా గుర్తించారు. దీంతో మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం శ్రీకాకుళం సర్వజన ఆసుపత్రి (రిమ్స్)కు తరలించి, అనంతరం మృతదేహాన్ని అతడి కుటుంబ సభ్యులకు పోలీసులు అప్పగించారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్టు పోలీసులు తెలిపారు.

యువకుడి అదృశ్యం


అదృశ్యమైన రాజా

శ్రీకాకుళం క్రైమ్: నగరానికి చెందిన ఓ యువకుడు మూడు రోజులుగా కనిపించడం లేదని అతడి మేనమామ పోలీసులకు ఫిర్యాదు చేశారు. వన్ టౌన్ ఎస్ఐ-2 కామేశ్వరరావు తెలిపిన వివరాల మేరకు.. స్థానిక చిన్నబరాటం వీధిలో ఓ రూములో నివాసం ఉంటున్న లంక రాజా అలియాస్ లక్కీ(24) అమెజాన్‌లో డెలివరీ బాయ్‌గా పనిచేస్తున్నాడు. శుక్రవారం తన స్నేహితుడు శివను పాత బస్టాండ్‌కు రప్పించి, డీఎస్పీ కార్యాలయం ఎదురుగా ఉన్న ఓ ఫాస్ట్‌ఫుడ్ సెంటర్‌లో ఆహారాన్ని తిన్నారు. అనంతరం స్నేహితుడి సెల్‌ఫోన్‌ను తీసుకుని బయటకు వెళ్లిన రాజా తిరిగి రాలేదు. ఈ విషయం తెలుసుకున్న అతడి మేనమామ పిరియా రాజా వన్‌టౌన్ పట్టణ పోలీసులకు ఫిర్యాదు చేశాడు. ఈ ఘటనపై ఎస్ఐ పి.కామేశ్వరరావు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

కారు - అగ్నిమాపక వాహనం ఢీ


నుజ్జునుజ్జయిన కారు ముందు భాగం

పొందూరు: పిల్లలవలస కూడలి సమీపంలో కారు-అగ్నిమాపక వాహనం ఢీకొన్నాయి. దీంతో కారు ముందుభాగం నుజ్జునుజ్జయింది. ఈ ఘటనలో ఎవరికీ ఎటువంటి గాయాలు కూడా కాకపోవడంతో అందరూ ఊపిరి పీల్చుకున్నారు. పోలీసుల సమాచారం మేరకు.. శ్రీకాకుళం నుంచి పొందూరు వైపు కారు వస్తుండగా.. మలుపు వద్ద ఎదురుగా వస్తున్న అగ్నిమాపక వాహనం బలంగా ఢీకొనడంతో ఈ ప్రమాదం జరిగింది. ఈ ఘటనపై పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

పవర్ లిఫ్టింగ్‌లో బంగారు పతకం


బంగారు పతకంతో శివకుమార్

సోంపేట: పట్టణానికి చెందిన కాశి శివకుమార్ విశాఖ పట్నంలో ఏపీస్టేట్ చాంపియన్‌షిప్ పోటీల్లో భాగంగా జరిగిన పవర్ లిఫ్టింగ్ జూనియర్ విభాగం బంగార పతకం సాధించాడు. ఈ సందర్భంగా శివను కుటుంబ సభ్యులు, తోటి స్నేహితులు అభినందించారు.

బ్రిటీష్ కాలం నాటి బంగ్లా.. ఇప్పుడిలా!


శిథిలావస్థలో ఉన్న బీచ్ సమీపంలోని ఆర్అండ్‌బీ బంగ్లా

గార: కె.మత్స్యలేశం బీచ్ ఎదురుగా బ్రిటీష్ కాలం నాటి ఆర్అండ్‌బీ బంగ్లా శిథిలావస్థకు చేరింది. దశాబ్దాల కిందట నిర్మించిన ఈ బంగ్లా నిర్వహణ లేక నేడు శిథిలావస్థకు చేరింది. అప్పట్లో ఈ బీచ్‌ను దర్శించేందుకు వచ్చే అధికారులు, ప్రజా ప్రతినిధులతో పాటు, పర్యాటకులు కూడా ఇక్కడ కొద్దిసేపు విశ్రాంతి తీసుకునేవారు. అటు తర్వాత పర్యాటక అభివృద్ధిలో భాగంగా బీచ్‌ను కొంతవరకు అభివృద్ధి చేశారు. అక్కడే పదేళ్ల కిందట పర్యాటక శాఖ టూరిస్ట్ రిసార్ట్ నిర్మించింది. ఈ రిసార్ట్ నిర్మించడంతో పర్యాటకులు ఇందులోనే విశ్రాంతి పొందేవారు. బ్రిటీష్ కాలంనాటి ఈ బంగ్లా నిర్వహణ లేకపోవడంతో పర్యాటకులు అంతగా ఆసక్తి చూపకపోవడం శిథిలావస్థకు చేరుకుంది. విశాలమైన ఆవరణలో ఆహ్లాదకరమైన వాతావరణంలో ఉండే ఈ బంగ్లా నిర్వహణ కోసం ఒక వాచ్‌మెన్ ఉండేవారు. గత ప్రభుత్వ హయాంలో కూడా ఈ బంగ్లా నిర్వహణ పట్టించుకోకపోవడం వల్ల నేడు పూర్తిగా శిథిల దశకు చేరుకుంది. ఎంతో చరిత్ర కలిగిన ఈ బీచ్‌ను సందర్శించే పర్యాటకుల కోసం ఈ బంగ్లాను కొంతవరకు బాగుచేయించి అందుబాటులోకి తీసుకురావాలని పలువురు కోరినా ఫలితం లేకపోయింది. ఇదిలావుంటే.. ఆర్ అండ్ బీ శాఖ పరిధిలో ఉన్న ఈ బంగ్లా శిథిలావస్థకు చేరడంతో ఆ శాఖ అధికారులు రెండేళ్ల కిందట ఈ బంగ్లా చుట్టూ ప్రహరీని నిర్మించేందుకు రూ.25 లక్షలతో లైన్ ఎస్టిమేట్ వేయించారు. ఆ తర్వాత అది ఏమైందనేది ఎవరికీ తెలియకపోవడం విశేషం. జిల్లాలో ప్రసిద్ధి చెందిన ఈ బీచ్‌ను సందర్శించే పర్యాటకుల కోసం ఈ బంగ్లా స్థానంలో కొత్త బంగ్లా నిర్మించి అందుబాటులోకి తీసుకురావాలని పలువురు పర్యాటకులు ఆ శాఖ అధికారులను కోరుతున్నారు.

ఇంటర్ విద్యార్థులకు పుస్తకాలేవీ?

సరుబుజ్జిలి: ఇంటర్ విద్యార్థులకు ప్రభుత్వం పాఠ్య పుస్తకాలు అందించడం కలగానే మారింది. గత నాలుగేళ్లుగా పాఠ్య పుస్తకాలు సరఫరా లేకుండా పోయింది. ఇప్పటికే జిల్లాలో ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లో ప్రవేశాలు ప్రారంభమయ్యాయి. ఈ విద్యా సంవత్సరానికైన అందుతాయన్న నమ్మకం విద్యార్థుల్లో లేదు. జిల్లాలోని 38 ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లో చదివే వారిలో ఎక్కువ శాతం పేద, గ్రామీణ కుటుంబాలకు చెందిన విద్యార్థులే ఉన్నారు. వీరందరికీ ఇంటర్ బోర్డు ఉచితంగా పాఠ్యపుస్తకాలు అందించాల్సి ఉంది. ఇప్పటికే విద్యార్థుల నుంచి ఇండెంట్ తీసుకొని పుస్తకాల ముద్రణ పంపిణీ జరగాలి. కళాశాలలతోపాటు ఆదర్శ, కస్తూర్బా, సాంఘిక సంక్షేమ, గిరిజన సంక్షేమశాఖ విద్యాలయాలకు ఉచితంగా పుస్తకాలు అందించాల్సి ఉన్నా అదెక్కడా కానరావడం లేదు. దీంతో బయట మార్కెట్‌లోనే అధిక ధరలకు పుస్తకాలు కొనుక్కొనే పరిస్థితి నెలకొంది. ఈ ఏడాది కూడా నేటికీ పాఠ్యపుస్తకాలు కళాశాలలకు చేరకపోవడంతో విద్యార్థులు ఆందోళన చెందుతున్నారు. అధ్యాపకులు చెప్పిన విషయాలను నమోదు చేసుకొని చదువుకుంటున్నట్లు వారంతా ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారాలు స్పందించాలని కోరుతుఆన్నరు.

కేంద్రమంత్రికి అభినందనలు

కేంద్ర మంత్రిగా ప్రమాణ స్వీకారం చేసిన శ్రీకాకుళం పార్లమెంట్ సభ్యులు కింజరాపు రామ్మోహన్ నాయుడుతోపాటు విజయనగరం పార్లమెంట్ సభ్యులు కలిశెట్టి అప్పలనాయుడుని పలువురు కలుసుకుని అభినందనలు తెలిపారు. జిల్లాకు చెందిన పలువురు టీడీపీ నాయకులు, ఇతర సంఘాల ప్రతినిధులు సోమవారం నూఢిల్లీలో వారిని మర్యాద పూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు.

- ఆంధ్రజ్యోతి బృందం


రణస్థలం: ఎంపీలు కింజరాపు రామ్మోహన్, కలిశెట్టి అప్పలనాయుడుతో టీడీపీ నాయకులు


శ్రీకాకుళం అర్బన్: రామ్మోహన్‌ను సత్కరిస్తున్న ఏపీ ఎన్జీవో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చౌదరి పురుషోత్తం నాయుడు


బూర్జ: మాజీ జడ్పీటీసీ ఆనెపు రామకృష్ణను ఆలింగనం చేసుకుంటున్న రామ్మోహన్


ఎల్ఎన్ పేట: రామ్మోహన్‌కు పుష్పగుచ్ఛం ఇచ్చి అభినందిస్తున్న టీడీపీ నాయకులు


జలుమూరు: రామ్మోహన్‌తో సారవకోట మండల టీడీపీ నాయకుడు సీతారాము నాయుడు


పొందూరు: కేంద్ర మంత్రిని అభినందిస్తున్న టీడీపీ జిల్లా ప్రధాన కార్యదర్శి లోలుగు వెంకట్

రామ్మోహన్‌కు మంత్రి పదవిపై సంబరాలు


కేక్ కట్ చేసి మిఠాయిలు పంచుతున్న టీడీపీ నాయకులు

ఎల్ఎన్ పేట: మూడు పర్యాయాలు ఎంపీగా ఎన్నికైన కింజరాపు రామ్మోహన్‌నాయుడు కేంద్ర మంత్రిగా ప్రమాణ స్వీకారం చేయడంపై టీడీపీ క్యాడర్ సంబరాలు చేసుకున్నారు. స్థానిక టీడీపీ నాయ కుడు తంగి అప్పన్న ఆధ్వర్యంలో కేక్‌ను కట్‌చేసి మిఠాయిలు పంచి ఆనందం వ్యక్తంచేశారు. కార్యక్రమంలో పలువురు కార్యకర్తలు పాల్గొన్నారు.

ఆదర్శంగా తీసుకోవాలి


సంబరాల్లో పాల్గొన్న యువకులు

నరసన్నపేట: ఎంపీ కింజరాపు రామ్మోహన్ నాయుడు కేంద్ర మంత్రిగా ప్రమాణ స్వీకారం చేసిన సందర్భంగా స్థానిక జూనియర్ కళాశాల మైదానంలో టీఎన్ఎస్ఎఫ్, యంగ్ క్రికెట్ మాస్టర్ అసోసి యేషన్ ఆధ్వర్యంలో సోమవారం సంబరాలు నిర్వహించారు. యూత్ ఐకాన్ రామ్మోహన్‌నాయుడును ఆదర్శంగా తీసుకుని ముందడుగు వేయాలని మాజీ సర్పంచ్ చిట్టిబాబు, టీఎన్ఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షుడు బలగ ప్రహర్ష సూచించారు. బాణసంచా కాల్చి ఆనందం వ్యక్తంచేశారు. కార్యక్రమంలో తెలుగుయువత నాయకులు రెడ్డి సతీష్, నీలం, వారణాశి రమేష్, క్రీడాకారులు, వాకర్స్ పాల్గొన్నారు.

ప్రకృతి వ్యవసాయ ఉత్పత్తుల విక్రయ స్టాల్ ఏర్పాటు


ప్రకృతి వ్యవసాయ ఉత్పత్తులను విక్రయిస్తున్న దృశ్యం

కంచిలి: కంచిలి మండల పరిషత్ కార్యాలయం వద్ద సోమవారం ప్రకృతి వ్యవసాయ ఉత్పత్తుల స్టాల్‌ను ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా వ్యవసాయ శాఖ అధికారి ధనుంజయరావు మాట్లాడుతూ మండలంలో ప్రకృతి వ్యవసాయం యూనిట్‌లో పండించిన పంటలు ఈ స్టాల్‌లో విక్రయించ నున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో డాక్టర్ శిరీష, కృష్ణంరాజు, ఐసీఆర్‌పీలు పాల్గొన్నారు.

రైతుల సమస్యలు పరిష్కరించాలి


నారాయణపురం ఆనకట్ట పరిశీలిస్తున్న దృశ్యం

బూర్జ: బూర్జ మండల రైతుల సమస్యలపై త్వరలో బాధ్యతలు స్వీకరించనున్న జిల్లా మంత్రులు దృష్టిసారించి పరిష్కరించాలని సీపీఐ జిల్లా కార్యదర్శి చాపర కృష్ణమూర్తి కోరారు. సోమవారం మండలంలోని నారాయణపురం ఆనకట్టతోపాటు పలుకాలువలను ఏపీ రైతు సంఘం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యుడు బుడితి అప్పలనాయుడుతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఓనిగెడ్డ ఆయకట్టు 8,500 ఎకరాలు, నాగావళి నదిపై ఉన్న ఓపెన్‌హెడ్ చానెల్ ఆయకట్టు పరిధిలో 8000 ఎకరాలు ఉన్నా, తగినంత నీరు లేక వర్షాధారంపై ఆధాపడాల్సివస్తోందని తెలిపారు.

సమస్యలపై పోరాడేది ఎస్ఎఫ్ఐ


మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్సీ శర్మ

ఆమదాలవలస: విద్యార్థుల సమస్యలపై పోరాడేది ఎస్ఎఫ్ఐ మాత్రమేనని మాజీ ఎమ్మెల్సీ ఎంవీఎస్ శర్మ తెలిపారు. సోమవారం మునిసిపాలిటీలోని చింతాడ పరిధిలో మూడో రోజు ఎస్ఎఫ్ఐ రాష్ట్ర విద్యావైజ్ఞానిక శిక్షణ తరగతులు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మతం పుట్టుక పరిణామం అన్న అంశంపై విద్యార్థులకు వివరించారు. ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి హరీష్ మాట్లాడుతూ విద్యార్థుల సమస్యలపై నిత్యం ప్రభుత్వాలతో పోరాడుతూ వాటి పరిష్కారానికి కృషి చేస్తున్నది ఎస్ఎఫ్ఐ మాత్రమేనన్నారు. కార్య క్రమంలో ఎస్ఎఫ్ఐ రాష్ట్ర అధ్యక్షుడు కె.పసన్నకుమార్, ఎస్ఎఫ్ఐ జిల్లా సహాయ కార్యదర్శి ఎం.సంతోష్, యు.దుర్గా ప్రసాద్ పాల్గొన్నారు.

విద్యారంగాన్ని బలోపేతం చేయాలి



మాట్లాడుతున్న యూటీఎఫ్ రాష్ట్ర కార్యదర్శి కిశోర్‌కుమార్

గుజరాతీపేట: ప్రభుత్వ పాఠశాలల బలోపేతం ద్వారా విద్యార్థుల్లో నైతిక హక్కులు, రాజ్యాంగ విలువలు కాపాడొచ్చని యూటీఎఫ్ రాష్ట్ర కార్యదర్శి ఎస్.కిశోర్‌కుమార్ అన్నారు. నగరంలోని యూటీఎఫ్ జిల్లా కార్యాలయంలో సోమవారం జిల్లా శాఖ అధ్యక్షుడు ఎల్.బాబూరావు అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్య పెంచడానికి ఉపాధ్యాయులు ప్రత్యేక డ్రైవ్ నిర్వహించాలన్నారు. జీవో నెంబరు 117ను రద్దు చేయాలన్నారు. గత ప్రభుత్వం చేసిన పాఠశాల విలీలాన్ని రద్దు చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో యూటీఎఫ్ జిల్లా కార్యదర్శి బి.శ్రీరామ్మూర్తి, జిల్లా గౌరవాధ్యక్షుడు కె.వైకుంఠరావు, సహాధ్యక్షుడు కె.దాలయ్య, రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు చౌదరి రవీంద్ర తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా శివపార్వతుల కల్యాణం


కల్యాణోత్సవంలో పాల్గొన్న భక్తులు

ఇచ్ఛాపురం: రత్తకన్న గ్రామంలో గల రామలింగేశ్వర ఆలయంలో శివపార్వతులు కల్యాణ వేడుకలు ఘనంగా జరిపారు. సోమవారం రాత్రి ఆలయ కమిటీ సభ్యులు ఆధ్వర్యంలో వేదపండితులు శాస్త్రోక్తంగా ఈ కల్యాణోత్సవాన్ని జరిపించారు. ఈ వేడుకల్లో వందలాది మంది భక్తులు పాల్గొన్నారు.

నంది అవార్డు గ్రహీతకు సన్మానం

ఇచ్ఛాపురం: టీ బరంపురం గ్రామానికి చెందిన కోలాటం జానపదం గురువు నాట్య బ్రహ్మ, నంది అవార్డు, జాతీయ పురస్కారాల గ్రహీత తిప్పన దనుంజయ రెడ్డికి గ్రామస్తులు ఘనంగా సన్మానించారు. సోమవారం రాత్రి గ్రామస్తులంతా సాలువలతో సత్కరించారు. హరిపురం గ్రామానికి చెందిన 25మంది మహిళలకు గత 4నెలలుగా కోలాటంలో శిక్షణ ఇస్తున్నారు. అతను కలలను మెచ్చి దనుంజయ, బాగ్యలక్ష్మి దంపతులకు దుస్సావువలతో సన్మానించి మెమెంటోలు, గురదక్షిణ సంభవాణాలతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ బోర పుష్ప, గ్రామ పెద్దలు మాజీ ఎంపీపీ కారంగి మోహన్‌రావు, చీకటి మాజీ చైర్మన్ కాతిల నరసింహమూర్తిరెడ్డి, దక్కత రామారావు, కురస్వామి తదితరులు పాల్గొన్నారు.

అడ్డగోలుగా బిల్లులు..ఆదరాబాదరాగా పనులు

- నిలిపి వేయించాలని ఎంఈవోకు రవికుమార్ ఆదేశం
- కొనసాగించిన హెచ్‌ఎం


రోడ్డు పనులు చేస్తున్న దృశ్యం


భవనాలకు రంగులు వేస్తున్న దృశ్యం

పొందూరు: పొందూరు ప్రభుత్వోన్నత పాఠశాలలో నాడు-నేడు పనులు ఆదరాబాదరాగా నిర్వహిస్తున్నారు. ఇక్కడ నాడు-నేడు పనులకు సంబంధించి గతంలో అప్పటి అధికార పార్టీ నాయకుల అండదండలతో అడ్డుగోలుగా బిల్లులు చెల్లించారన్న ఆరోపణలు ఉన్న విషయం విదితమే. పనులు జరగకపోయినా బిల్లులను మాత్రం సంబంధిత కాంట్రాక్టర్లకు ముందుగానే చెల్లించడంపై అప్పట్లో విమర్శలొచ్చాయి. ఇంతలో టీడీపీ ప్రభుత్వం అధికారంలోకి రావడంతో నాడు-నేడు పనులను నిలిపివేయాలని ఉన్నతాధికారులు ఆదేశించారు. కాని ఇక్కడ ప్రభుత్వోన్నత పాఠశాలలో పనులు జరుగకపోయినా బిల్లులు చెల్లించారన్న ఆరోపణల నేపథ్యంలో అక్రమాలు ఎక్కడ బయటపడతాయోనని రెండు రోజులుగా రోడ్డు తదితర పనులను నిర్వహిస్తు న్నారు. సోమవారం పనులు జరగడంపై ఎంఈవో-2కు ఎమ్మెల్యే రవికుమార్ ఫోన్‌చేసి పనులు నిలిపివేయాలని ఆదేశించారు. ఆయన హెచ్‌ఎంకు సూచించినా పనులు జరగడం విశేషం. ఈ విషయంపై ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేయనున్నట్లు ఎంఈవో తెలిపారు.

వీఆర్‌కు పొందూరు ఎస్ఐ

పొందూరు: పొందూరు పోలీస్‌స్టేషన్ ఎస్ఐ వై.రవి కుమార్‌ను వీఆర్‌కు పంపిస్తూ ఉన్నతాధికారులు సోమవారం ఉత్తర్వులు జారీచేశారు. పొందూరు ఎస్ఐగా ఎస్‌బీలో పనిచేస్తున్న ప్రభాకరరావును ప్రస్తుతం తాత్కాలికంగా నియమిస్తూ ఉత్తర్వులు జారీచేశారు. దీంతో సోమవారం ఆయన విధుల్లో చేరారు.

బాధితులకు ఆర్థిక సాయం

రణస్థలం: పైడిభీమవరం గ్రామానికి చెందిన కోనేటి జస్వంత్ ఇటీవల జరిగిన రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడ్డాడు. అదేవిధంగా లొడగల రాధా అనారోగ్యంతో బాధపడుతోంది. వీరికి వైద్య ఖర్చులు రూ.లక్షల్లో అవ్వడంతో స్థానిక నాయకుడు సివిల్ ప్రసాద్ అరబిందో పరిశ్రమ యాజమాన్యం దృష్టికి తీసుకెళ్లాడు. దీంతో యాజమాన్యం స్పందించి వైద్య ఖర్చుల నిమిత్తం జస్వంత్‌కు రూ.2 లక్షలు, లొడగల రాధకు రూ.లక్ష ఆర్థిక సాయం అరబిందో యాజమాన్యం చేశారు. కార్యక్రమంలో కమలాకర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ప్రకృతి వ్యవసాయంతో మేలు

సోంపేట: ప్రకృతి వ్యవసాయ ఉత్పత్తులు ఎంతోమేలు చేస్తాయని ఏపీఎం రమణమ్మ తెలిపారు. సోమవారం సోంపేట మహిళామండలి సమాఖ్య కార్యాలయం వద్ద ప్రకృతివ్యవసాయ ఉత్పత్తులను ప్రదర్శించారు. ఈ సందర్భంగా మహిళా మండలి సభ్యులకు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో మహిళామండలి సమాఖ్య సీసీ రాణి, యాంకర్ కుమారి పాల్గొన్నారు.

కళింగపట్నం వరకు ఆర్టీసీ బస్సులు నడపాలి

గార: శ్రీకాకుళం నుంచి సింగుపురం మీదుగా కళింగపట్నం వరకు ఆర్టీసీ బస్సులు నడపాలని మండల ప్రజలు కోరుతున్నారు. ఈ రూట్‌లో నిత్యమూ వందలాది మంది విద్యార్థులు కళింగపట్నంలో గల జూనియర్ కళాశాలకు, గార హైస్కూల్‌కి వెళ్లి వస్తుంటారు. అలాగే పది గ్రామాలకు చెందిన ప్రయాణికులు జిల్లా కేంద్రానికి నిత్యమూ వెళ్లి వస్తుంటారు. అయితే వీరికి బూరవెల్లి రూట్‌లో ఆర్టీసీలు లేకపోవడంతో ప్రైవేట్ వాహనాల్లో వెళ్లాల్సి వస్తోంది. గతంలో ఈ రూట్‌లో ఆరు బస్సులు నడిపేవారు. ఇప్పుడు కేవలం కొమరవానిపేట వరకు ఒక బస్ రెండు ట్రిప్పులు నడుపుతున్నారు. దీనివల్ల విద్యార్థులకు ఎటువంటి ఉపయోగం లేదు. ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి ఈ రూట్‌లో కళింగపట్నం వరకూ ఆర్టీసీ బస్సులు నడిపేలా చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు.

జిల్లాకు మహర్దశ

అరసవల్లి: శ్రీకాకుళం ఎంపీ కింజరాపు రామ్మోహన్ నాయుడుకి కేంద్ర మంత్రి పదవి రావడంతో జిల్లాకు మహర్దశ పట్టనుందని టీడీపీ జిల్లా ఉపాధ్యక్షుడు పీఎంజే బాబు అన్నారు. సోమవారం ఆయన పార్టీ జిల్లా కార్యాలయంలో విలేకరులతో మాట్లాడుతూ.. జిల్లాలోని సమస్యలపై పూర్తి అవగాహన ఉన్న వ్యక్తి రామ్మోహన్ అని, పెండింగ్‌లో ఉన్న వంశధార, మహేంద్రతనయ, బాహుదా, నాగావళి, వంశధార నదుల అనుసంధానం ప్రాజెక్టులు పూర్తవుతాయన్నారు. తద్వారా జిల్లా వాసులకు సాగు, తాగునీటి సమస్యకు పరిష్కారం దొరుకుతుందన్నారు. జిల్లాలోని పట్టణాల అభివృద్ధి చెందుతాయని, రైల్వేజోన్ వస్తుందని, మూలపేట పోర్టు పూర్తవుతుందన్నారు. ఈయతోపాటు ఐటీడీపీ జిల్లా అధ్యక్షుడు ప్రధాన విజయరాం, సింతు సుధాకర్, బీసీ సాధికార సమితి రాష్ట్ర సభ్యుడు కొమ్మనాపల్లి వెంకటరామరాజు తదితరులు ఉన్నారు.

కేంద్ర మంత్రి పదవిపై హర్షం

సంతబొమ్మాళి: ఎంపీ కింజరాపు రామ్మోహన్ నాయుడుకు కేంద్రమంత్రిగా నియమించడంపై మండలంలో పలువురు హర్షం వ్యక్తంచేసి సంబరాలు చేసుకున్నారు. చిన్న వయసులోనే కేంద్రమంత్రిగా బాధ్యతలు చేపట్టడం ఆనందంగా ఉందని, జిల్లా అభివృద్ధికి దోహదపడుతుందని టీడీపీ మండల అధ్యక్ష, కార్యదర్శులు జీరు భీమారావు, రెడ్డి అప్పన్న, పీఏసీఎస్ మాజీ చైర్మన్ అట్టాడ రాంప్రసాద్ అన్నారు. అలాగే నాయకులు బుచ్చ మురళీకృష్ణ, సూరాడ ధనరాజ్, కూశెట్టి భానుప్రకాష్, బెండి అరుణ్ కుమార్, సూరాడ దాసురాజు, వారాధి చంటి తదితరులు హర్షం వ్యక్తంచేశారు.

శివపార్వతులకు పూజలు

ఇచ్ఛాపురం: పట్టణంలోని చిదంబరేశ్వరాలయంలో శివపార్వతులు కల్యాణ వేడుకలు ఘనంగా జరిపారు. సోమవారం ఆలయంలో శివపార్వతులకు ప్రత్యేక అభిషేకాలు, కుంకుమ పూజలు నిర్వహించారు. అనంతరం శాస్త్రోక్తంగా భాజా బజంత్రీలతో కల్యాణ వేడుకలు జరిగాయి. వేడుకల్లో అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

జాగ్రత్తలు పాటించాలి

కంచిలి: వరి విత్తనాలు ప్రైవేట్ డీలర్ల వద్ద కొనుగోలు చేసే సమయంలో జాగ్రత్తలు అవసరమని వ్యవసాయ శాఖ అధికారి ధనుంజయరావు తెలిపారు. సోమవారం కంచిలిలో ఓ ప్రైవేటు ఎరువుల దుకాణంలో పరిశీలిం చారు. ఈ సందర్భంగా మాట్లా డుతూ లైసెన్స్ పొందిన డీలర్ వద్ద కొనుగోలు చేయాలని, తప్పనిసరిగా బిల్లు తీసుకోవాలని తెలిపారు.